మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manantionalistvoice.com epaper.mananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 169 | 17 ఆదివారం, మే 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

## తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

### చైనా పర్యటన తరవాత వైఖరిలో మార్పు



**వాషింగ్టన్,మే16నేషనలిస్ట్ వాయిస్**

తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.కు పైగా దూరంలో ఉంది. సుదూర ప్రాంతం కారణంగా మేం వేగంగా స్పందించడం కష్టమే.



## 18న కేరళలో యూడిఎఫ్ ప్రభుత్వం

### నేడు గవర్నర్‌కు మంత్రుల జాబితా

### కాబోయే సిఎం అభ్యర్థి సతీషన్ వెల్లడి

**తిరువనంతపురం,మే16నేషనలిస్ట్ వాయిస్**

కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం 18న కొలువు తీరనుంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని,

మిగతా 2లో




### నమ్మకమైన బ్యాంక్‌గా

## స్త్రీనిధి ఎదగాలి

- మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటు
- మంత్రి సీతక్క సూచన

## పోలీసులకు లొంగిపోయిన భగీరథ

- లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి
- నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి

**హైదరాబాద్,మే16నేషనలిస్ట్ వాయిస్**

పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగి పోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.




## పేదరికం లేని సమాజామే లక్ష్యం

02

- స్వచ్ఛత మన జీవితోల భాగం కావాలి
- ఎక్కువమంది పిల్లలే మనకు సంపద
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

## నెదర్లాండ్స్ పర్యనటలో ప్రధాని మోడీ

### మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం

### సెమీ కండక్టర్ల విషయలంఓ భారత్ దూసుకెళ్తోందని వెల్లడి

### యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన

### మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయమని కితాబు

02



### పార్టీలో ఉండాలనుకునే వారు ఉండొచ్చు

## వద్దనుకుంటే వెళ్ళవచ్చు



02

- టీఎంసీ నుంచి పోటీ చేసిన అభ్యర్థులతో మమతా బెనర్జీ భేటీ
- పార్టీ తిరిగి పుంజుకుంటుందని మమతా బెనర్జీ ధీమా
- టీఎంసీ ఎప్పటికీ తలవంచదన్న మమతా బెనర్జీ
- పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, తృణమూల్ కాంగ్రెస్
- పార్టీలో అంతర్గత విబేధాలు తలెత్తాయనే ఊహాగానాలు వినిపించాయి. ఈ
- నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి
- మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది.
- పార్టీలో ఉండాలనుకునే వారు ఉండవచ్చని, వద్దనుకునే వాళ్ళు వెళ్ళిపోవచ్చని ఆమె స్పష్టంగా చెప్పినట్లు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి.

### తమిళనాడు సిఎం, మంత్రులకు

## శాఖల కేటాయింపు

### విజయ్ వద్దే హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్


### సెంగోట్టియన్‌కు ఆర్థిక శాఖ కేటాయింపు

**చెన్నై,మే16నేషనలిస్ట్ వాయిస్**

ముఖ్యమంత్రి విజయ్ సిఫార్సు మేరకు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి విజయ్ తన వద్ద హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మహిళా సంక్షేమం, యువజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ వాటర్ సప్లై శాఖలను ఉంచుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పేదరిక నిర్మూలన, నీటిపారుదల ప్రాజెక్టుల శాఖలను ఎన్.ఆనంద్‌కు అప్పగించారు. పబ్లిక్ వర్క్స్, హైవేస్, మైనర్ పోర్ట్స్, క్రీడల అభివృద్ధి శాఖలను ఆదవ్ అర్జునకు కేటాయించారు.

## విదేశాల్లో ఉన్న విషయాన్ని మర్చిపోయా

### సొంత దేశంలో ఉత్సవానికి హాజరైనట్టుగా ఉంది: మోదీ



నెదర్లాండ్స్ లోని ది హేగ్ లో ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మోదీ ఆర్థిక, సాంకేతిక రంగాలలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని వ్యాఖ్య సెమీకండక్టర్ల తయారీ రంగంలో వేగంగా ముందడుగు వేస్తున్నామన్న ప్రధాని భారతదేశం ప్రస్తుతం ఆర్థిక, సాంకేతిక రంగాలలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ అన్నారు.

మిగతా 2లో

### పెట్రో ధరల పెంపు

## ప్రజల నెత్తిన పిడుగు



### ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం

### ధరల పెంపు దారుణం అంటూ ఎక్స్‌లో సిఎం రేవంత్ పోస్ట్

**హైదరాబాద్,మే16నేషనలిస్ట్ వాయిస్**

పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

మిగతా 2లో

# నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,మే16నేషనలిస్ట్ వాయిస్

సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

మొదటిపేజీ తరువాయి

# నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలి

హైదరాబాద్,మే16నేషనలిస్ట్ వాయిస్

ఉద్యోగులు హక్కులతో పాటు విధులు కూడా గుర్తుంచుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. స్త్రీనిధి సంస్థను అందరం కాపాడుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు స్త్రీనిధి తోడ్పాటు అందిస్తోందని వెల్లడించారు. మైక్రో ఫైనాన్స్ బాధల నుంచి మహిళలకు విముక్తి కోసం స్త్రీనిధి ఏర్పాటయిందని తెలిపారు. ఇప్పటివరకు రూ.24 వేల కోట్ల రుణాలు పంపిణీ చేసిన స్త్రీనిధి అని చెప్పారు. 32 లక్షల మహిళలకు రుణాలు అందించిందని స్పష్టం చేశారు. తెలంగాణ మహిళలకు నమ్మకమైన బ్యాంక్‌గా స్త్రీనిధి ఎదగాలన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను అనుసరిస్తున్నాయని.. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతున్న స్త్రీ నిధి బ్యాంక్‌పై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తప్పుడు ఆరోపణలు వస్తే వెంటనే వెరిఫై చేసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పుడు ఆరోపణలతో సంస్థ ప్రతిష్ట దెబ్బతినకూడదని మంత్రి వివరించారు. మహిళల అభివృద్ధే సమాజ అభివృద్ధికి పునాది అని చెప్పారు. చిన్న వ్యాపారాలు, గృహాధారిత ఉపాధికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిందని. ఆదివాసీ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నాం. స్త్రీనిధి మహిళల కోసం మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థ. స్త్రీనిధిని కాపాడుకోవాలి. ఉద్యోగ అనుకూల ప్రభుత్వం మా ప్రభుత్వం. స్త్రీ నిధి ఏర్పాటులో, దాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన విద్యాసాగర్ రెడ్డికి అభినందనలు. నూతన నాయకత్వంలో ఈ సంస్థ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి సీతక్క వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# పేదరికం లేని సమాజామే లక్ష్యం

శ్రీకాకుళం,మే16నేషనలిస్ట్ వాయిస్

పేదరికం లేని సమాజం చూడాలనేదే తన కోరిక అని సీఎం చంద్రబాబు అన్నారు. సమాజం మారితే స్వచ్ఛాంధ్ర సాకారమవుతుందని చెప్పారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తలసరి ఆదాయం పెంచాలనేది తన ప్రధాన లక్ష్యమన్నారు. సంపద సృష్టించి పేదవాళ్లకు పంచాలి. ఆర్థిక అసమానతలు తగ్గించాలి. ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే అది అధికారుల వల్లే వస్తుంది. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రతో స్వచ్ఛత వైపు అడుగులు వేస్తున్నాం. స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. అదే మనకు మంచి చేస్తుంది. అలవాట్లు మారాలి.. తద్వారా సమాజం మారుతుంది. గత 16 నెలలుగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహిస్తున్నాం. వ్యర్థాల నుంచి కరెంట్ ఉత్పత్తి చేస్తున్నాం. ఒకప్పుడు నా పాదయాత్రల సమయంలో చెత్తే ఎక్కువ కనిపించేది. చెత్త నుంచి సంపద సృష్టించడానికి పార్కులు ఏర్పాటు చేశాం. సింగిల్ యూజ్ ఎ÷-లాస్టిక్‌ను నిషేధించాలి. గత 23 నెలల్లో రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలతో మన పిల్లలకు 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. విశాఖకు గూగుల్ తీసుకొచ్చాం. పరిశ్రమలతో ఉత్తరాంధ్రకే వలసలు రావాలని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పాం. పిల్లలే సంపద అని ఇవాళ చెబుతున్నా. మూడో బిడ్డ పుట్టిన వెంటనే రూ.30 వేలు ఇస్తాం. నాలుగో బిడ్డ పుడితే.. రూ.40 వేలు ఇస్తాం. పిల్లలు భారమనుకోకూడదు.. వాళ్లే సంపద అని గుర్తించాలి. తల్లికి వందనం కింద రూ.15 వేలు అందిస్తున్నాం. భగవంతుడు కరుణిస్తే.. ఈ మొత్తాన్ని పెంచుతాం అని అన్నారు. గత ఐదేళ్లు గొడ్డలి పార్టీ చేసిన అరాచకం చూశాం. ప్రజల ఆస్తులన్నీ మార్చేసి గందరగోళం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు చేపట్టాం. భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వానిది.

మొదటిపేజీ తరువాయి

# తైవాన్‌పై మాట మార్చిన ట్రంప్

చైనా చాలా శక్తిమంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి అని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్య్ర ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. తైవాన్ జలసంధిలో అంతటా శాంతి, స్థిరత్వాన్ని పరిరక్షించడమే ఇరుదేశాల మధ్య ఉన్న అతిపెద్ద విషయమన్నారు. అమెరికా- చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా... ప్రత్యర్థులుగా కాదని అన్నారు. తైవాన్‌ను తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# పార్టీలో ఉండాలనుకునే వారు ఉండొచ్చు.. వద్దనుకుంటే వెళ్ళవచ్చు: మమతా బెనర్జీ

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులతో కాళీఘాట్‌లోని తన నివాసంలో మమతా బెనర్జీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ పార్టీ తిరిగి పుంజుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారాలనుకునే వారిని వెళ్ళనీయండని, కానీ పార్టీని కొత్తగా నిర్మిస్తానని ధీమా వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పార్టీ కార్యాలయాలను పునర్నిర్మించాలని సూచించారు. వాటికి రంగులు వేద్దామని, అవసరమైతే తాను కూడా వేస్తానని తెలిపారు. టీఎంసీ ఎప్పటికీ తలవంచదని అన్నారు. ప్రజల తీర్పును వారు దొంగిలించారని విమర్శించారు.

మొదటిపేజీ తరువాయి

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# విదేశాల్లో ఉన్న విషయాన్ని మర్చిపోయా..

నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా 'ది హేగ్' నగరంలో ఏర్పాటు చేసిన ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశం సాధిస్తున్న డిజిటల్ ప్రగతిని, ప్రవాస భారతీయుల సేవలను ఆయన కొనియాడారు.ప్రస్తుతం డిజిటల్ చెల్లింపుల రంగంలో భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని ప్రధాని గర్వంగా ప్రకటించారు. దేశంలో ఇప్పుడు నెలకు ఏకంగా 20 బిలియన్ డాలర్ల మేర డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని వెల్లడించారు. సాంకేతిక రంగంలో మన దేశం ఎంతో ప్రగతి సాధించిందని చెప్పారు. ఒకప్పుడు భారత్‌లో కేవలం 4 యూనికార్న్ స్టార్టప్ సంస్థలు మాత్రమే ఉండేవని, కానీ నేడు వాటి సంఖ్య 100కు చేరిందని గుర్తుచేశారు. భవిష్యత్తు సాంకేతికతకు అత్యంత కీలకమైన సెమీకండక్టర్ల తయారీ రంగంలోనూ భారత్ వేగంగా ముందడుగు వేస్తోందని, దానికి సంబంధించిన పనులు క్షేత్రస్థాయిలో చురుగ్గా సాగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్‌లో ఉన్న భారతీయుల ప్రేమ, ఉత్సాహాన్ని చూస్తుంటే తాను విదేశంలో ఉన్నాననే సంగతి మర్చిపోయానని, సొంత దేశంలో ఏదో ఉత్సవానికి హాజరైనట్లు అనిపిస్తోందని ప్రధాని భావోద్వేగానికి లోనయ్యారు. నెదర్లాండ్స్ నాయకత్వం ఎప్పుడు కలిసినా అక్కడి భారతీయ సమాజం చూపిస్తున్న ప్రతిభను, క్రమశిక్షణను ప్రశంసిస్తూనే ఉంటుందని చెప్పారు. తరాలు మారి, దేశాలు మారినా భారతీయులు తమ కుటుంబ విలువలను, సాంప్రదాయాలను ఎప్పటికీ వదులుకోలేదని కొనియాడారు. ప్రపంచంలో ఎన్నో సంస్కృతులు కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ, భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ ప్రవాసుల హృదయాల్లో బలంగా సజీవంగా ఉందనడానికి ఈ సభే నిదర్శనమన్నారు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడి దేశంలో దశాబ్దాల తర్వాత ఒక సంపూర్ణ మెజారిటీ కలిగిన స్థిరమైన ప్రభుత్వం ఏర్పడిందని ప్రధాని గుర్తుచేశారు. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయులు తనపై ఉంచిన నమ్మకమే దేశాభివృద్ధి కోసం తనను ఆగనివ్వకుండా, అలసిపోనివ్వకుండా ముందుకు నడిపిస్తోందని మోదీ ఎమోషనల్ అయ్యారు.

మొదటిపేజీ తరువాయి

# తమిళనాడు సిఎం, మంత్రులకు శాఖల కేటాయింపు

ఆరోగ్యం, మెడికల్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖలను డాక్టర్ కె.జి.అరుణ్ రాజ్‌కు అప్పగించారు. ఫైనాన్స్, పెన్షన్స్ శాఖల బాధ్యతలను కె.ఎ.సెంగొట్టయ్యన్‌కు అప్పగించగా.. ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, కన్స్యూమర్ ప్రొటెక్షన్, ప్రైస్ కంట్రోల్ శాఖలను పి.వెంకటరమణన్‌కు కేటాయించారు. విద్యుత్, న్యాయ, జైళ్లు, అవినీతి నిరోధక శాఖలను ఆర్.నిర్మల్ కుమార్‌కి కేటాయించారు. స్కూల్ ఎడ్యుకేషన్, తమిళ అభివృద్ధి, సమాచార ప్రచార శాఖ, కల్చర్, ఫిల్మ్ టెక్నాలజీ శాఖలను రాజ్ మోహన్‌కు అప్పగించారు. మైన్స్ అండ్ మినరల్స్ శాఖను డాక్టర్ టి.కె.ప్రభుకు కేటాయించగా.. ఇండస్ట్రీస్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ శాఖల బాధ్యతలను సెల్వి ఎస్.కీర్తనకు అప్పగించారు. ఆయా శాఖలను మంత్రులకు కేటాయిస్తూ లోక్ భవన్ ప్రకటన విడుదల చేసింది. తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఎన్.ఆనంద్, ఆదవ్ అర్జున, అరుణ్ రాజ్, సెంగొట్టయ్యన్, బి.వెంకటరమణన్, నిర్మల్ కుమార్, రాజ్ మోహన్, డాక్టర్ టి.కె.ప్రభు, ఎస్.కీర్తనలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు.

మొదటిపేజీ తరువాయి

# హైదరాబాద్ లో భూముల విలువను పెంచబోతున్నాం: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణలో భూముల మార్కెట్ విలువ (రిజిస్ట్రేషన్ ధరల) పెంపుదలపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్‌డేట్ ఇచ్చారు. రాష్ట్రంలో త్వరలోనే శాస్త్రీయ పద్ధతిలో భూముల మార్కెట్ విలువను సవరించబోతున్నామని వెల్లడించారు. హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాలలో భూముల విలువ భారీగా పెరిగే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాలను ప్రామాణికంగా తీసుకుని ఈ ధరల పెంపు ఉంటుందని వివరించారు. ఈ శాస్త్రీయ సవరణల వల్ల కొన్ని ప్రాంతాలలో మార్కెట్ విలువ కనీసం రూ. 15 లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. గత ప్రభుత్వం ఆర్థికవేత్త అరవింద్ సుబ్రహ్మణ్యం కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా గతంలో రెండు సార్లు భూముల విలువను పెంచిందని మంత్రి గుర్తుచేశారు. అయితే, చివరిగా 2022 ఫిబ్రవరిలో భూముల మార్కెట్ విలువను సవరించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు

ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# 18న కేరళలో యూడిఎఫ్ ప్రభుత్వం

తిరువనంతపురం,మే16నేషనలిస్ట్ వాయిస్

కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం 18న కొలువు తీరనుంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, ఈనెల 17వ తేదీ ఆదివారంనాడు మంత్రుల జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్నట్టు వీడీ సతీశన్ తెలిపారు. మే 18న తనతో పాటు మంత్రులంతా ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) నేతలతో శనివారంనాడు సమావేశానంతరం మీడియాతో సతీశన్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలుచేసినా సెక్యులర్ విధానాన్ని కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు సతీశన్ చెప్పారు. 'కేరళంలో కొన్ని శక్తులు విద్వేష ప్రచారం సాగిస్తున్నాయి.కానీ ముస్లిం లీగ్, వారి నేత పనక్కాడ్ సైయిద్ సాదిఖ్ అలి బలమైన సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉన్నారు. యూడీఎఫ్ కూడా సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉంది. ఈ విధానాన్ని కొనసాగిస్తాం' అని వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఐయూఎంఎల్‌తో యూడీఎఫ్ పొత్తును బీజేపీ, సీపీఎం లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేశాయని, కానీ ప్రజలు ఆ ఆరోపణలను తిప్పికొట్టి 102 సీట్లలో తమను గెలిపించారని సతీశన్ చెప్పారు. కాగా, దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ చెన్నితాల నివాసానికి వెళ్లి సతీశన్ కలుసుకున్నారు. మంత్రివర్గం కూర్పు, శాఖలపై ఆయనతో చర్చించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌పై యూడీఎఫ్ విజయం సాధించింది. 140 స్థానాల్ల 102 సీట్లు గెలుచుకుంది. 2021 నుంచి విపక్ష నేతగా సతీశన్ వ్యవహరిస్తూ ఎల్‌డీఎఫ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో ఆయనను సీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.

# వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

**ఏర్గట్ల (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) ఏర్గట్ల, మే 16:**

గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏర్గట్ల మండల పరిధిలోని తోర్తి గ్రామానికి చెందిన సల్ల ముత్తమ్మ (85) అనే వృద్ధురాలు శనివారం తన ఇంటి సమీపంలో కూర్చొని ఉంది. ఆ సమయంలో వేగంగా వచ్చిన ఒక గుర్తుతెలియని వాహనం ఆమెను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడింది.?ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అత్యవసర వాహన సిబ్బందికి సమాచారం అందించారు. 108 సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో వృద్ధురాలు ముత్తమ్మ మృతి చెందినట్లు సమాచారం. వృద్ధురాలి మరణంతో తోర్తి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



# ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం వేస్తారా?

- మోడీకి కార్పొరేట్లపై ఉన్న ప్రేమ పేదలపై లేదు. - సీపీఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి.

- సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం.

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కేంద్రంలో అధికారం ఉంది కదా అని బిజెపి ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని,ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి కార్పొరేట్ల పై ఉన్న ప్రేమ పేద ప్రజలపై లేదని సీపీఐ కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి ఆరోపించారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శనివారం సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక కమాన్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓడ ఎక్కేదాక ఓడ మల్లయ్య ఓడ దిగినాక బోడ మల్లయ్య అనే చందంగా నరేంద్ర మోడీ వ్యవహారం ఉందని,ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్రం వంటగ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారం వేసిందని,గతంలో వాణిజ్య గ్యాస్ ధర పెంచడంతో టీస్టాల్, టిఫిన్ సెంటర్ లలో ధరలు పెంచారని, పేదలు కనీసం బయట టిఫిన్ చేయడానికి కూడా భయపడుతున్నారని అన్నారు. గత కొంత కాలం క్రితం అమెరికా,ఇజ్రాయిల్ ఏకమై ఇరాన్ పై బాంబుల దాడులు చేయడం వల్ల అంతర్జాతీయంగా చమురు కొరత ఏర్పడే అవకాశం ఉందని విస్తృత ప్రచారం జరిగినా కేంద్రం మాత్రం అలాంటి పరిస్థులు లేవని ప్రజలను నమ్మబలికారని,అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ తగ్గినప్పుడు కూడా దేశంలో మోడీ ప్రభుత్వం చమురు ధరలు తగ్గించలేదని,పైగా ఇందన వాడకం తగ్గించాలని మోడీ ఉచిత సలహాలు ప్రజలకు ఇస్తున్నాడని అన్నారు. ధరల పెరగడం మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని, వాటితో పాటు అన్ని రంగాలపై ప్రభావం పడి పేద,మధ్యతరగతి,సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయే అవకాశాలు





ఉన్నాయని,ప్రజలపై భారం వేయడానికి పూనుకున్న కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సురేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,టేకు మల్ల సమ్మయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్,కొట్టె అంజలి,బామండ్ల పెల్లి యుగేందర్,బూడిద సదాశివ,నగర కార్యవర్గ సభ్యులు గామినేని సత్యం,బాకం ఆంజనేయులు,చెంచల మురళి,నూనావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు ప్రభుత్వ పాఠశాలల లోనే

**గంపలగూడెం నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులకు సృజనాత్మకమైన, నిర్మాణాత్మకమైన, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని ఊటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ, అధ్యాపకులు అంటున్నారు. శనివారం నాడు ఊటుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, , బి సి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఊటుకూరు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ ప్రచారం చేశారు. ఉచిత విద్య, మధ్యాహ్న భోజన పథకం, సుశిక్షితులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు కావలసిన పలు సదుపాయాలు, తల్లికి వందనం, విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లోని దొరుకుతాయని తెలిపారు..



ప్రధానోపాధ్యాయ అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను వివరిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# విద్యాభివృద్ధి విజ్ఞానానికి గ్రంథాలయాలే నిలయాలు

**తిరువూరు నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులు, ప్రజలు గ్రంధా లయాలలోని వైజ్ఞానిక పుస్తకాలను చదవడం ద్వారానే తమ విద్యను, విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటారని తిరువూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి కె పద్మావతి అన్నారు. గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిక్షణ కార్యక్రమాలలో భాగంగా తిరువూరు గ్రంథాలయంలో శనివారం నాడు విద్యార్థులకు వేస్ట్ గా పారవేసిన కొబ్బరి చిప్పలపై చిత్రలేఖనం వేయడం పద్మావతి నేర్పించారు. అలాగే పెనుగొలను గ్రంథా లయంలో గ్రంథాలయ నిర్వాహకులు తెనాలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు వార్తాపత్రికలు, నీతి కథలు చదివించారు, పలు రకాల ఆటలు ఆడించారు.



# 19, 21వ డివిజన్లలో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగర అభివృద్ధే లక్ష్యంగా ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు తెలిపారు.నగరపాలక సంస్థ పరిధిలోని 19వ మరియు 21వ డివిజన్లలో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 19వ డివిజన్ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ సుదగోని మాధవి కృష్ణ కుమార్ గౌడ్, 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం, మున్సిపల్ అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.




# ఉద్యమకారుల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

## పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్న ఉద్యమకారులు

**పెద్దపల్లి, మే 16: నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ ఉద్యమకారులను అధికారికంగా గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడాన్ని పెద్దపల్లి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జనగామ రవి స్వాగతించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో సంవత్సరాల పాటు పోరాటం చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేసే దిశగా ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.కమిటీ చైర్మన్‌గా కె. కేశవరావు, సభ్యులుగా ప్రొఫెసర్ ఎం. కోదండరాం, మంత్రి పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్‌లను నియమించడం ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే కీలక ముందడుగని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక మంది కార్యకర్తలు తమ కుటుంబాలను, ఉపాధిని పక్కన పెట్టి రాష్ట్ర సాధన కోసం కష్టపడ్డారని గుర్తు చేశారు. అలాంటి ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు కె. కేశవరావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఉద్యమ నినాదాలతో కార్యక్రమ ప్రాంగణం మార్మోగింది. తెలంగాణ సాధనలో అమరులైన వీరులను స్మరించుకుంటూ ఉద్యమకారులు ఐక్యతను ప్రదర్శించారు. ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు నాయకులు కోరారు. 2001 నుంచి రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కార్యకర్తలను అధికారికంగా గుర్తించాలని, ముఖ్యంగా ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లిన వారికి ప్రత్యేక గౌరవం కల్పించాలని ఉద్యమకారులు ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉద్యమకారుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల సేవలను గుర్తించి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండల కార్యదర్శి కాసర్ల సాగర్ రెడ్డి, నల్లకొండిల్ల రాజేశం, బెజ్జాల ప్రభాకర్, పత్తి తిరుపతి రెడ్డి తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# అంగరంగ వైభవంగా శోభయవానంగా సాగిన మండల పూజా కార్యక్రమం

**పెబ్బేరు మే16 నేషనలిస్ట్ వాయిస్**

పెబ్బేరు పురపట్టణం ఆరాధ దైవమైన శ్రీ స్వయంభు మిట్టభక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ మరియు నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరిగి నేటితో మండలం రోజులు ముగుస్తున్న శుభ తరణములో వైశాఖ అమావాస్య శనివారం పురస్కరించుకొని శ్రీ స్వయంభు మిట్టభక్తాంజనేయ దేవస్థానం నందు నిర్వహించిన మండల పూజలు స్వామివారికి విశేష అభిషేకం పత్రపూజ, నవగ్రహం, మన్యుసూక్త, ధ్వజస్తంభ హోమాలు అంగరంగ వైభవంగా జరిగినవి. వేదమంతాల గోషణతో భక్తుల శ్రీరామనామ సంకీర్తనలతో ..శ్రీ మిట్ట భక్తాంజనేయ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది..... అమావాస్య శనివారం కలిసి రావడంతో ఇట్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు .. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను మరియు అన్నప్రసాద వితరణను విజయవంతం చేశారు అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.





# హుజురాబాద్ రూరల్ సిఐ శ్రీనివాస్,కి పద్మశాలి సంఘం ఘన సత్కారం

**హుజురాబాద్ మే 16 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం బి.సి. ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం రూరల్ సిఐ శ్రీనివాస్, మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బోకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంగెం సత్యనారాయణ మాట్లాడుతూ, ఇటీవల బదిలీపై హుజురాబాద్ రూరల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ గతంలో ఇక్కడే టౌన్ ఎస్ఐగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. వృత్తిరీత్యా ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలు అందించిన అధికారిగా ఆయనకు మంచి పేరు ఉందని కొనియాడారు. రాబోయే కాలంలో కూడా అదే స్ఫూర్తితో సామాన్య ప్రజల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, బాధితులకు న్యాయం జరిగే విధంగా తోడ్పాటు అందించాలని వారు కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో సిఐ తమ సంఘం తరపున పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ అభినందన కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి శ్రీనివాస్, బి.సి. ఆజాద్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాగర్, రమేష్, ఓదెలు, నడిగోటి రమేష్, చంద్రమౌళి, కొలిపాక క్రాంతి కుమార్, ప్రవీణ్, పంజాల వెంకటేశ్వర్లు, సల్మోహన్ తదితరులు పాల్గొన్నారు.






# చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు

# కరీంనగర్ సిపి గౌష్ ఆలం




- గోవుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 6 చెక్‌పోస్టుల ఏర్పాటు
- హిందూ మత సంఘాల ప్రతినిధులతో సీపీ సమీక్షా సమావేశం

**కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ మే 16**

రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. శనివారం నాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో విశ్వ హిందూ పరిషద్ (ఎవ్హా), బజరంగ్ దళ్, గోరక్ష ప్రముఖ్ తదితర హిందూ మత సంఘాల ప్రతినిధులతో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ, పండుగ వేళ ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణా లేదా గోవధకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా, తక్షణమే పోలీసులకు తెలియజేయాలే తప్ప చట్టాన్ని ఉల్లంఘించకూడదని హెచ్చరించారు. అలా కాదని చట్టాన్ని అతిక్రమిస్తే లిలి'తెలంగాణ గోవధ నిషేధ మరియు జంతు సంరక్షణ చట్టం, 1977' (Telangana Prohibition of Cow Slaughter and Animal Preservation) పాల్గొన్నార ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు.

### గోవుల అక్రమ రవాణాపై పూర్తి నిషేధం పటిష్ట నిఘా

రాష్ట్రంలో గోవుల అక్రమ రవాణాను పూర్తిగా నిషేధించినట్లు సీపీ తెలిపారు. పశువుల రవాణాకు సంబంధించి నిబంధనలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు: రవాణా చేసే పశువులకు సంబంధించి వెటర్నరీ డాక్టర్లు జారీచేసే ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్' (Fit for Transport) పత్రాలు తప్పనిసరిగా తనిఖీ చేస్తారు.

### 6 వ్యూహాత్మక ప్రాంతాలలో చెక్‌పోస్టులు



పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 121 చెక్‌పోస్టులు, 52 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని.. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా 6 చోట్ల చెక్‌పోస్టులన ఏర్పాటు చేసినట్లు సీపీ వెల్లడించారు.

### చెక్‌పోస్టుల వివరాలు:

1. కరీంనగర్ రూరల్ లోని ముగ్ధంపూర్ 2. కరీంనగర్ కొత్తపల్లి మండలం చింతకుంట 3. చొప్పదండి మండలం ఆర్నకొండ 4. గంగాధర మండలం తుర్కాసినగర్ 5. తిమ్మాపూర్ మండలం రేణికుంట 6. హుజురాబాద్‌లోని పరకాల క్రాస్ రోడ్డు

### రెండు వారాల పాటు ఆకస్మిక తనిఖీలు

ఈ చెక్‌పోస్టుల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సరిపడా పోలీసు సిబ్బందిని కేటాయించామని, రానున్న రెండు వారాల పాటు నిరంతరం మరింత పటిష్ట భద్రతను కొనసాగిస్తామని సీపీ తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. చట్టాన్ని ఉల్లంఘించి పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, రవాణాకు ఉపయోగించిన వాహనాలను కూడా సీజ్ చేస్తామని సీపీ హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రథమ ప్రాధాన్యతని, అందరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, హిందూ సంఘాల పెద్దలు ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


# ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించి జీవో నెంబర్ :679 విడుదల చేసిన సందర్భంగా ఉద్యమ కారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం కమిటీ ఏర్పాటును స్వాగతీస్తున్నమ్మన్నారు. కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి వర్యులు, దుద్దిల్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మరియు కమిటీ చేర్మెన్ కే. కేశవరావు, సభ్యులు :మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ లు, ప్రో. కోదండరాం, అద్దెంకి దయాకర్, మోతే శోభనరెడ్డి రాములు నాయక్ లకు పాలాభిషేకం చేసి , స్వీట్లు పంపిణీ చేస్తూ కృతజ్ఞతలు తెలిపామన్నారు..ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ తెలంగాణ +ూ ఆనంద్ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నగర అధ్యక్షులు గొడిశల రమేష్ గౌడ్,జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల రాజు,రాష్ట్ర నాయకులు బొల్లం లింగమూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు సత్తినేని శ్రీనివాస్,నగర కార్యదర్శి మంద వెంకన్న గౌడ్,కరీంనగర్ మండల అధ్యక్షులు చిందం రాజేశం , బూర్ల ప్రకాష్, వెన్నం రాజి రెడ్డి, పెద్దిరాజు సత్యనారాయణ రాజ్ , చిందం మల్లయ్య,కొలిపాక శ్రీనివాస్, బిందు, మెరుగు లక్ష్మీ, లింగంపల్లి సత్యనారాయణ, మహేందర్, పల్లె నారాయణ గౌడ్ , పెద్దపల్లి మధుసూదన్, వాసం సత్యనారాయణ , గుమ్మడి శ్రీధర్,ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి కోట సిరి శంకర్,రాకేష్ , సతీష్ , మజర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ పబ్లిక్ డిటెక్టివ్ సర్వీస్ మెంబర్‌గా మద్దిశెట్టి సామేలు




**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**

ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్ వైసి జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ మద్దిశెట్టి సామేలుకి పోలీస్ పబ్లిక్ డిటెక్టివిటీ కమిషనర్ సంవస్ట పీఆధ్వర్యంలో సర్వీస్ మెంబెర్ ఐడెంటిటీ కార్డ్ అందజేయడం జరిగింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ గుర్తింపు ఇచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా అడిచెర్ల రాజు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన అడిచెర్ల రాజు నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర పార్టీ నియామకపు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేసింది. ఓబిసి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన అడిచెర్ల రాజు మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యదర్శి ఆఫీస్ బేరర్ గా అవకాశం కల్పించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ , రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి లతోపాటు నా నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులకు మిత్రులు శ్రేయోభిలాషులు కార్యకర్తలకు అందరికీ అడిచెర్ల రాజు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం , ఓబీసీ మోర్చా బలోపేతం కోసం తన వంతు శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించుటకు ప్రభుత్వం కమిటీ వేయడం శుభ పరిణామం

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రజా ప్రభుత్వం కమిటీ వేయడం శుభపరిణామం అని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని ఇట్టి ఉద్యమ కారులను ఆదుకోవడానికి ఉద్యమ కారుల గుర్తింపు ప్రక్రియకు కమిటీ ప్రభుత్వ పరంగా వేయడం వల్ల ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన తెలంగాణ రాజకీయ జేఏసీ జిల్లా బాధ్యులను ఉద్యమకారుల గుర్తింపులో భాగస్వామ్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ గా కేశవరావు మరియు సభ్యులుగా కోదండరాం ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, శోభన్ రెడ్డి గార్లను నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు త్వరలోనే ఉద్యమకారులకు న్యాయం జరుగుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అధికారులకు కీలక ఆదేశాలు

- రైతులు సన్న వరి సాగు చేయాలి -జిల్లా కలెక్టర్ హైమావతి

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వరి ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుస్నాబాద్, అక్కన్నపేట మండలాలకు చెందిన వరి ధాన్యాన్ని 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల రెండు గోదాముల్లో నిల్వ చేస్తున్నామని తెలిపారు. ఒక గోదాం పూర్తిగా నిండిపోవడంతో మరో గోదాంలో ఉన్న గన్ని బ్యాగులను తరలించి ధాన్యం నిల్వకు సిద్ధం చేయాలని సూచించారు.హమాలీలు పూర్తిగా ధాన్యం దిగుమతి పనుల్లోనే పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డికి సూచించారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో రైతులు సన్న వరి సాగు చేయాలని, సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ అందిస్తున్నదని తెలిపారు. జిల్లాలో సన్న బియ్యం అవసరాలను తీర్చేందుకు రైతులు అధికంగా సన్న వరి పండించాలని కలెక్టర్ హైమావతి కోరారు. ఈ పర్యవేక్షణలో హుస్నాబాద్ ఆర్డీవో వి. రామ్మూర్తి, ఏసీపి ఎస్. సదానందం, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఎమ్మార్వో లక్ష్మారెడ్డి, ఎస్సై పి. లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పలువురు అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.






# గోవా టూర్‌లో విషాదం ఇద్దరు యువకుల దుర్మరణం

**పెబ్బేరు మే16 నేషనలిస్ట్ వాయిస్**

గోవా టూర్‌కు వెళ్తుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పెబ్బేరు పట్టణానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీ సమీపంలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. పెబ్బేరు పట్టణానికి చెందిన నలుగురు యువకులు కారులో గోవాకు బయలుదేరారు. మార్గమధ్యంలో హుబ్లీ దగ్గర రోడ్డుపై ఆగి ఉన్న లారీని వారి కారు వేగంగా వెళ్లి ఢీకొట్టినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో తోకల రాజశేఖర్ (44), మహేష్ (39)అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. మరో ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలు కాగా, వారిలో భాను శంకర్ ఉన్నట్లు సమాచారం.మృతి చెందిన తోకల రాజశేఖర్‌కు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉండగా, మహేష్‌కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబాలకు వీరే ఆధారంగా ఉండటంతో వారి మరణ వార్త తెలిసి కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.ఈ విషాద ఘటనతో పెబ్బేరు పట్టణంలో శోకచ్ఛాయలు అలుముకున్నాయి. గోవా సరదా యాత్రకు వెళ్లిన యువకులు మృతిచెందడంతో స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.





# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

- సంస్కృతిక వారసత్వాన్ని కొనసాగించాలి
- నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

విద్యార్థులు చదువుతో పాటు కళలు, సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని, మన సంస్కృతిక వారసత్వాన్ని భావి తరాలకు అందించాలని కరీంనగర్ నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.విద్యా వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 'ఆర్ట్ క్రాఫ్ట్ మరియు కల్చరల్ దినోత్సవం'లో మేయర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి అశ్విని నానాజీ వాడేకార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. జవహర్ బాల భవన్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు మరియు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని అభినందించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఆర్ట్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్‌ను మేయర్ ఆసక్తిగా తిలకించి, విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జవహర్ బాల భవన్ సిబ్బంది శ్రీమతి మంజుల, శ్రీధర్, రాధాకృష్ణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు శ్రీ డి. శ్రీనివాస్, అశోక రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఉమారాణి, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తెలంగాణా రక్షణ సేన పార్టీ (కవితక్క )పార్టీ లో కలసిన సిరిసిల్ల జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 16**

తెలంగాణా రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కవిత సమక్షంలో గుంటుక సంపత్ ఆధ్వర్యంలో తిరుపతి, నరేష్ పార్టీ లో చేరారు. వారికి తెలంగాణా రక్షణ సేన పార్టీఅధ్యక్షురాలు కవిత కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు,పార్టీ కోసం కష్టపడాలని ఇప్పుడు ప్రజలు తెలంగాణ రక్షణ సేన పార్టీ కి ప్రాధాన్యత ఇస్తున్నారని అందుకే భారీగా పార్టీ లో చేరడానికి యువత ముందుకు వస్తున్నారని గుంటుక సంపత్ తెలిపారు.



# ఉపయోగించని వస్తువులలోని మంచినీరే డెంగ్యూ దోమలకు ఆవాసాలు మలేరియా అధికారి వెంకటేశ్వరావు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**

జాతిగా డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శనివారం పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులకు జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వర్లు,,డాక్టర్ రాంబాబు లు దోమలు డెంగ్యూ,చికెన్ గున్యా ,మలేరియా,,మెదడువాపు వ్యాధి మొదలైన వ్యాధులు వ్యాప్తి చేస్తాయని కాబట్టి ముందస్తు జాగ్రత్తగా మన ఇల్లు,పరిసరాలలోని నిలువ నీటిని తీసివేస్తేనే భయంకరమైన డెంగ్యూ వ్యాధికి దూరంగా ఉండొచ్చని అవగాహన కలిగిస్తూ డెంగ్యూ లార్వాలను , గంభుషియా చేపలను ప్రదర్శించారు.కార్యక్రమంలో రామనాథం, రాకం శ్యామ్ బాబు, విజయ్,మూర్తి,నరసింహారావు, వెంకట్,సుజాత లయన్స్ క్లబ్ సెక్రటరీ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు



# పోలీస్ కమిషనర్ సునిల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**

ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునిల్ దత్ ని సుడా చైర్మన్ గా నియమితులైన పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా తో సత్కరించి,పూల మొక్కను బహుకరించారు... వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్ధ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చలకాయల వీరభద్రం,అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు..



# ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ చొరవ స్వయంగా విద్యుత్ లైన్ పనుల్లో పాల్గొన్న సర్పంచ్ భూక్య రమణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**



వీ ఆర్ బంజార గ్రామ పంచాయతీలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాల పరిరక్షణకు గ్రామ సర్పంచ్ భూక్య రమణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామ పరిధిలో విద్యుత్ లైన్‌కు సంబంధించిన నిర్వహణ పనులు జరుగుతున్న సమయంలో, గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ స్వయంగా అక్కడికి చేరుకుని పనుల్లో పాల్గొని సహకరించిన ఘటన స్థానికంగా చర్చనీ యాంశ మైంది. గ్రామంలో విద్యుత్ సరఫరా సజావుగా కొనసాగేందుకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తవ్వాలని ఆకాంక్షిస్తూ, సంబంధిత సిబ్బందితో సమన్వయం చేస్తూ సర్పంచ్ భూక్య రమణ స్వయంగా పర్యవేక్షణ నిర్వహించడంతో పాటు పనులు వేగంగా పూర్తయ్యేలా సహకరించినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ, ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేస్తున్న సర్పంచ్ కృషిని పలువురు గ్రామస్తులు అభినందించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజల పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలి

**- సామాన్యుల పై భారం మోపొద్దు...**

**- ఎన్నికల అనంతరం భారం మోపడం మోడీ ప్రభుత్వం దివాలా కోర్ చర్య...**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఓరుగంటి భిక్షమయ్య...**

**(నేషనలిస్ట్ వాయిస్) మే 16, పినపాక ప్రతినిధి**

అశ్వాపురం: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, సీనియర్ నాయకుడు గాదె కేశవరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రోల్. డిజిల్ పై 3 రూపాయలు పెంచడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు. డీజిల్, పెట్రోల్ దరల పెరుగుదల వల్ల నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతాయని దీని వల్ల సామాన్య ప్రజలు పై అధిక భారం పడుతుందన్నారు. ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ముందే చెప్పారని ఎన్నికల అనంతరం బిజెపి సర్కారు రేట్లు పెంచుతుంది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రంలో ని బిజెపి ప్రభుత్వం



వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తురుమలగూడెం సర్పంచ్ కుంజా జాన్, సితారామపురం సర్పంచ్ సప్కా పిచ్చయ్య. బట్టీల గుంపు సర్పంచ్ సరిత, అమెర్ద గ్రామం ఉప సర్పంచ్ అంజిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాక రాములు, కందుల లక్ష్మణ్, బారాజు సంపత్ , మాదినేని రాంబాబు, వెంకటేశ్వర్లు, వేముల విజయ్,

# స్వర్ణ నంది పురస్కారం పొందిన ప్రకృతి ప్రేమికుడు ప్రకాష్ ను శాలువతో ఘనంగా సత్కరించి అభినందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి మే 16**

పర్యావరణ పరిరక్షణ కోసం 25 సంవత్సరాలుగా నిరంతరం వృక్ష సంపాదనను కాపాడాలని లక్ష్యంతో సాగుతున్న పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ ప్రకృతి ప్రకాష్ కు ఇదే నెల ఐదవ తేదీన, భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వ సౌజన్యంతో మొగిలి అండ్ ఎన్ఎస్ వారి సహకారంతో హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో సినీ నటుడు డాక్టర్ బాబు మోహన్ గారి చేతుల మీదుగా స్వర్ణ నంది పురస్కారాన్ని ప్రకృతి ప్రకాష్ స్వీకరించాడు, 25 సంవత్సరాలుగా తన చిన్ననాటి నుండి పర్యావరణ పరిరక్షణ కోసం సాగడంతో నేటికీ 24 రాష్ట్రస్థాయి అవార్డులు 13 జాతీయ స్థాయి అవార్డులు, గ్లోబల్ పీస్ యూనివర్సిటీ చెన్నై నుండి గౌరవ డాక్టరేట్ ను సైతం పొందాడు, అయితే 2026 సంవత్సరం ఇదే నెలలో స్వర్ణ నంది పురస్కారాన్ని సైతం పొందడంతో, కోనరావుపేట మండలం సుద్దాలలో శుక్రవారం సాయంత్రం ఓ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైనా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తిరుగు ప్రయాణంలో, కొనరావుపేట మండలం మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లన్న కోరిక మేరకు అదే సుద్దాల గ్రామంలోనీ ప్రకృతి ప్రకాష్ ఇంటికి వెళ్ళి డిపి ఈపి స్కూల్ గ్రౌండ్ లో, ప్రకృతి ప్రకాష్ ను చాలువ తో ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు, దాదాపు 20 నిమిషాలు ప్రకాష్ తో ముచ్చటించి , ప్రకృతి కోసం కష్టపడుతున్న తన సేవలను ప్రకాష్ ఫోన్లో చూసి, ప్రకాష్ చేస్తున్న కృషిని తెలుసుకున్నాడు, ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జీవకోటి మనుగడకు ప్రకృతి పచ్చని చెట్లే ఆధారం అని ప్రకృతిని రక్షించడంలో ప్రకృతి ప్రకాష్ పనితనం ఎంతో విలువైనదని వెలకట్టలేనిదని , తాను చెట్ల కింద రాలిన విత్తనాలు సేకరించి అడవుల్లో వేదజల్లడం తాను విసిరే ప్రతి విత్తనం భావితరాలకు భవిష్యత్తు అని, ప్రపంచంలో కోట్ల జనాభా ఉన్నప్పటికీ ప్రకృతి కోసం ఆలోచించే మంచి మనసును కలిగి ఉండడం దైవ సంకల్పం అన్నారు, ఇన్ని అవార్డులు పొందిన ప్రకృతి ప్రకాష్ గ్రామానికి ఎంతో విలువను తెచ్చాడన్నారు, ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించాలని , ప్రకృతి ప్రకాష్ ప్రకృతి కోసం భావితరాల బంగారు భవిష్యత్తు కోసం కష్టపడడం ఎంతో గొప్పది అన్నారు, ప్రకృతిని కాపాడడం కొందరికే సాధ్యమని , స్వర్ణ నంది అవార్డు ప్రకృతి ప్రకాష్ కే కాదు సుద్దాల గ్రామానికి సైతం గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మండల మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లన్న, మరియు సుద్దాల, మంగళపల్లి , పల్లిమక్త, నాయకులు, వార్డు





మెంబర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో అరిగోస పడుతున్న అన్నదాత

**ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో సర్కారు ఘోర వైఫల్యం.**

**తరుగు పేరుతో నిలువు దోపిడీ.. బోనస్ హామీ ఏమైంది?**

**వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయకపోతే భారీ ఆందోళనలు: బీజేపీ కిసాన్ మోర్చా హెచ్చరిక**

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16.**

రాష్ట్రంలో రైతాంగం పండించిన ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాస్తవరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వారు స్వయంగా పరిశీలించారు. కల్లాల వద్ద నెల రోజుల పైబడి పడిగాపులు కాస్తున్న రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై, మంత్రుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు. కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం అన్ని విధాలా సహకరిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ చేతగానితనం వల్లే రైతులు రోడ్డున పడ్డారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**రవాణా వ్యవస్థ కుదేలు.. కాంట్రాక్టర్లకే పెద్దపీట**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే, ఇక్కడ రవాణా వ్యవస్థ పూర్తిగా పడకేసిందని నాయకులు విమర్శించారు. ఖమ్మం జిల్లాలో రవాణా కాంట్రాక్టులను ఉమ్మడి జిల్లాలకు చెందిన ఒకే కాంట్రాక్టర్ కు కట్టబెట్టడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆరోపించారు. కనీసం మూడు, నాలుగు లారీలు కూడా లేని వారికి కాంట్రాక్టులు ఎలా అప్పగిస్తారని అధికారులను నిలదీశారు. లారీల కొరత ఉంటే పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా జగ్గయ్యపేట లాంటి ప్రాంతాల నుంచి వందలాది లారీలను రప్పించి తక్షణమే ధాన్యాన్ని తరలించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వం గోనె సంచులు, హమాలీ ఛార్జీలు, రవాణా ఖర్చులు, గోదాముల అద్దెలు సహా అన్ని నిధులను సమకూరుస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కనీస పర్యవేక్షణ చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు.

**తరుగు పేరుతో నిలువు దోపిడీ.. మిల్లర్లతో కుమ్మక్కు**

కొనుగోలు కేంద్రాల్లో రైతులను నిలువునా దోచుకుంటున్నారని బీజేపీ నాయకులు మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర కింద రూ. 2389 చెల్లించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బస్తాకు 7 కిలోల నుంచి 10 కిలోల వరకు తరుగు, తాలు పేరుతో కోతలు విధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లర్లు, స్థానిక మంత్రులు, అధికారులు కుమ్మక్కై ఈ దోపిడీకి తెరలేపారని ఆరోపించారు. వంద బస్తాలు మిల్లుకు వెళితే 90 బస్తాలకే రశీదులు ఇస్తున్నారని, మిగిలిన 10 బస్తాల డబ్బులు ఎవరు భరిస్తారని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఎన్నికల ముందు గొప్పగా చెప్పిన రూ. 500 బోనస్ ఏమైందని, ఆ బోనస్ ఇచ్చే దిక్కు లేకనే ఇలా రైతుల కడుపు కొడుతున్నారా అని విమర్శించారు.

**ప్రణాళికా లోపం.. హెలికాప్టర్ రివ్యూలు**

రాష్ట్ర మంత్రులకు రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, హెలికాప్టర్లలో వచ్చి తూతూ



మంత్రంగా సమీక్షలు నిర్వహించి వెళ్లిపోతున్నారని మధుసూదన్ రెడ్డి, కోటేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి నెలలోనే ఏ జిల్లాలో ఎంత దిగుబడి వస్తుందో అంచనా వేసి, దానికి తగ్గట్టుగా రవాణా, గోనె సంచులు, గోదాముల ప్రణాళిక చేసుకోవడంలో ప్రభుత్వ యంత్రాంగం దారుణంగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు కనీసం 30 శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని, నిన్నటికి నిన్న ఒక రైతు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. చింతకాని, బోనకల్ మండలాల్లో మొక్కజొన్నలు వర్షానికి తడిసిపోతుంటే హడావిడిగా ప్రైవేటు ట్రాక్టర్లు పెట్టి తరలించారని, మిగతా రైతుల పట్ల ఎందుకు ఆ శ్రద్ధ చూపడం లేదని ప్రశ్నించారు. ఈ మొత్తం వైఫల్యానికి బాధ్యత వహిస్తూ సంబంధిత మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

**వారం రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలి: అల్టిమేటం**

ప్రస్తుతం వాతావరణం అనుకూలించడం లేదని, రాబోయే రోజుల్లో భారీ వర్షాలు, ఈదురు గాలులు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వానికి బీజేపీ నాయకులు డెడ్ లైన్ విధించారు. మరో వారం రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం, మొక్కజొన్నను పూర్తి స్థాయిలో కొనుగోలు చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే, రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అడుగడుగునా మంత్రులను, ప్రభుత్వాన్ని అడ్డుకుంటామని, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. రైతులు అధైర్యపడొద్దని, బీజేపీ వారికి అండగా ఉండి తీరుతుందని, మద్దతు ధరతో పాటు ప్రతి గింజనూ కొనిపించే బాధ్యత తాము తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి కనతల అశోక్ రెడ్డి,నున్న రవికుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, జిల్లా కార్యదర్శి తొండపు సైదేశ్వర రావు ,వైరా మండల అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, ఆపది రామారావు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవగాహన సదస్సు సేంద్రీయ వ్యవసాయంతోనే అధిక లాభాలు

**హుజురాబాద్ మే 16 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మండలం సిరసపల్లి గ్రామంలో వానాకాలం పంటల సాగుపై శనివారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సహకారంతో వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలి: డాక్టర్ హరికృష్ణ ఈ సదస్సులో తెలంగాణ రైతు శిక్షణ కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ, వానాకాలం పంటల సాగులో ఖర్చులను తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. పంట వ్యర్థాలను తగులబెట్టకుండా భూమిలోనే కలియదున్నడం ద్వారా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల వాడకాన్ని, ముఖ్యంగా యూరియాను తగ్గించి సేంద్రీయ ఎరువులను ఉపయోగించడం ద్వారా భూసారం పెరిగి అధిక లాభాలు వస్తాయని ఆయన వివరించారు.వరి సన్నరకాలతోనే మద్దతు ధర: డాక్టర్ కే మదన్మోహన్ రెడ్డికేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ కే మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడిని ఇచ్చే సన్నరకాల వరి సాగును ఎంచుకోవాలని, దీనివల్ల మార్కెట్లో మంచి మద్దతు ధర లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం సిరసపల్లి గ్రామ సర్పంచ్ రామారావు మాట్లాడుతూ, రైతులు కేవలం సాంప్రదాయ వ్యవసాయానికే పరిమితం కాకుండా లాభదాయకంగా ఉండే సమీకృత వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు గ్రామ ఉపసర్పంచ్ రాజేష్ మాట్లాడుతూ, ఈ రైతు అవగాహన కార్యక్రమం



నెల రోజుల పాటు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని, జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో వ్యవసాయ విస్తరణాధికారిణి ఏ ఈ ఓ హారిక, గ్రామ ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ ప్రతినిధులు, లబ్ధిదారులైన రైతులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాసర శ్రీకృష్ణ భగవానుడు కి మె 31 న దొండల సమర్పణ

**బాసర:**

**నేషనలిస్ట్ వాయిస్**



బాసర శ్రీకృష్ణ ఆలయం వద్ద పురుషోత్త మాసము అధికమాసం సందర్భంగా మే 31న శ్రీకృష్ణ భగవానునికి దొండల సమర్పణ నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఇందలో బాగంగా హైదరాబాద్ లోని జుబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ వారి చేతుల మీదుగా పోస్టల్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భూమానంద్ మహారాజ్ సురేష్ యాదవ్ జ్ఞానేశ్వర్ యాదవ్ యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పినపాక నియోజకవర్గ సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి పొంగిలేటి ఉన్నత స్థాయి సమీక్ష

## - రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందించడమే లక్ష్యం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(నేషనలిస్ట్ వాయిస్) మే 16, పినపాక ప్రతినిధి.**

మణుగూరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులు, మరియు నిధుల మంజూరు తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారని పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక సహకారంతో పినపాక నియోజకవర్గాన్ని సాగునీటి రంగంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రతి ఎకరాకూ నీరందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. పులుసుబొంత ప్రాజెక్టు కరకగూడెం మండలం కరకగూడెం మండల పరిధిలో ప్రతిపాదిత పులుసుబొంత ప్రాజెక్టు ద్వారా సుమారు 4,500 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ను ఆదేశించారు. అలాగే ఫారెస్ట్ క్లియరెన్స్‌కు (అటవీ శాఖ అనుమతులు) సంబంధించిన అన్ని అడ్డంకులను తొలగించేందుకు అధికారులతో చర్చించి, వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రేగులగండి ప్రాజెక్టు మణుగూరు మండలంలోని రేగులగండి ప్రాజెక్టు ద్వారా సుమారు 2,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ప్రస్తుతం ఈ పనులు సజావుగా సాగుతున్నాయి. గతంలో ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించిన విషయాన్ని గుర్తుచేస్తూ, మిగిలిన పనులను పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

### మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం

అశ్వాపురం మండల పరిధిలోని మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా సుమారు 16,000 ఎకరాలకు సాగునీరు అందించేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేశారు. దాదాపు రూ. 25 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులు ప్రస్తుతం అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఈ మే నెల చివరి నాటికి లేదా వచ్చే జూన్ నాటికి ఈ పనులు పూర్తి కానున్నాయి. ఈ ప్రాజెక్టు పనులు పూర్తయిన వెంటనే 'రైట్ కెనాల్' (Right Canal) కు నీటి విడుదల సాధ్యమవుతుంది. అయితే, 'లెఫ్ట్ కెనాల్' (రావట్ ఝుఝుశ్రీ) పనులకు ఇంకా అదనపు నిధులు కావాల్సి ఉన్నందున, దానికి సంబంధించిన ప్రతిపాదనలను



(Proposals) తక్షణమే సిద్ధం చేయాలని మంత్రి పొంగిలేటి అధికారులను ఆదేశించారు. దోమలవాగు చెరువు మినీ రిజర్వాయర్ బూర్గంపాడు మండలంలోని దోమలవాగు చెరువును మినీ రిజర్వాయర్ (బ్యాలెన్సింగ్ రిజర్వాయర్)గా అభివృద్ధి చేయడం ద్వారా సుమారు 14,000 ఎకరాలకు సాగునీటి వసతి కల్పించే అవకాశముంది. ఈ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం మరియు ములుగు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన ల్యాండ్ అక్విజిషన్, ఇతర చర్యలు చేపట్టాలని సూచించారు.

### అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు

ఈ సమీక్షా సమావేశంలో పినపాక నియోజకవర్గ పరిధిలోని వివిధ ఎత్తిపోతల పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు మరియు తాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు, రైతులకు తక్షణ ప్రయోజనం చేకూరేలా పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని, అవసరమైన నిధుల మంజూరు, సాంకేతిక అనుమతులు, పరిపాలనా ముందడుగులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల ఉన్నతాధికారులను మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. పినపాక నియోజకవర్గంలో సాగునీటి రంగాన్ని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు ముఖంలో నవ్వులు పూయించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న గుజ్జర్లపూడి రాంబాబు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమించబడిన గుజ్జర్లపూడి రాంబాబు కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నేతలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్,ఏపూరి మహేందర్,తోటకూరి శివయ్య, పిఏసిఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు ఇల్లందు ఏఎంసీ డైరెక్టర్ గబ్రు నాయక్ తో కలిసి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ మనుగడకు చిత్తశుద్ధితో పనిచేయాలని, వర్గాల కతీతంగా పార్టీని అభివృద్ధి చేయాలని, ఎప్పటికప్పుడు పార్టీ పెద్దల యొక్క సలహాలు సూచనలు స్వీకరించి మీ బాధ్యతను నిర్వహించాలని, సూచించారు. మీరు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు మీ సలహాలు స్వీకరిస్తానని, పార్టీ మనుగడ కోసం కృషి చేస్తానని రాంబాబు తెలిపారు.



# మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ వ్యర్థాలను తీయించిన సర్పంచ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**

శనివారం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ప్లాస్టిక్ ఉండటం వలన వాటిని తీపియడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ పి .అనురాధ మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఇంచార్జి గా తక్కెల్లపల్లి రవీందర్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**





ఖమ్మం తెలంగాణ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రివర్యులు, కేసీఆర్ మాజీ మంత్రివర్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టీ . రామ రావు. ఆదేశాల మేరకు ఖమ్మం ఉమ్మడి జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఇన్‌చార్జిగా విచ్చేసిన తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఖమ్మం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ పిలుపుమేరక. శనివారం తెలంగాణ భవన్‌లో ఖమ్మం టూ టౌన్ క్లస్టర్‌కు సంబంధించి ఇన్‌చార్జిలుగా నియమించబడిన ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ భక్తుల మురళి, నాయకుడు శీలంశెట్టి వీరభద్రం, తాజుద్దీన్, మంత్రి పీఏ కిరణ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పార్టీ సూచనల మేరకు డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి బూత్‌కు ఆండ్రాయిడ్ ఫోన్లు కలిగిన ఇద్దరు చొప్పున క్రియాశీలక నాయకులను నియమించి వారి వివరాలను పార్టీకి అందజేయాలని సూచించారు. ఈ నెల 20 లేదా 21 తేదీల్లో ఖమ్మం నియోజకవర్గంలోని 355 బూత్‌లకు సంబంధించి బూత్‌కు ఇద్దరు చొప్పున సుమారు 725 మంది కార్యకర్తలతో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి సభ్యత్వ నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఇంటింటికి తిరిగి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుర్రి వెంకట్, మచ్చ నరేందర్, బుర్రి వినయ్, ఊటుకూరు రవికాంత్, నాయకులు మన్నే వెంకటరమణ, లింగనబోయిన సతీష్, పాల నాగేశ్వరావు, మల్లికార్జున్, దొడ్డా శ్రీను, సూత్రాల శ్రీను, చంద్రకాని శ్రీను, ప్రభు చక్రవర్తి, చిన్నబోయిన ఉదయ్ కుమార్, అఫ్జల్ పాషా, సైదా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని తొలగించాలని చుస్తే ఊరుకోము

**(నేషనలిస్ట్ వాయిస్) మే 16, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం:తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు, వెట్టిచాకిరి నిర్మూలన కోసం తన ప్రాణాలను అర్పించిన మహాయోధుడు దొడ్డి కొమరయ్య గారి విగ్రహాన్ని తొలగించాలంటూ అధికారులు నోటీసులు జారీ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండల మరియు జిల్లా యాదవ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.1946లో నిజాం నిరంకుశ పాలన, దేశ్ముఖ్‌లు జాగీర్దార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై మొదటి తూటాకు బలైన అమరుడు దొడ్డి కొమరయ్య. అలాంటి మహానేత విగ్రహాన్ని తొలగించాలని ప్రయత్నించడం అంటే తెలంగాణ చరిత్రను అవమానించడం, అమరవీరుల త్యాగాలను తక్కువ చేసి చూడడమే అని మండిపడ్డారు. తెలంగాణ కోసం పోరాడిన మహానుభావుల విగ్రహాలు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో చోట్ల ఉన్నప్పటికీ, కేవలం దొడ్డి కొమరయ్య గారి విగ్రహంపైనే కక్షసాధింపు చర్యలు తీసుకోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యాదవ జాతి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని ఎవరు ప్రయత్నించినా సహించేది లేదని హెచ్చరించారు.ప్రభుత్వం వెంటనే ఈ నోటీసును రద్దు చేయాలి. స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి విగ్రహ పరిరక్షణకు హామీ ఇవ్వాలి. లేదంటే యాదవ సమాజం ఊరుకోదు. మండల, జిల్లా స్థాయిలో భారీ రాస్తారోకోలు, ధర్నాలు, ముట్టడులు నిర్వహిస్తాం. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరిస్తాం. దొడ్డి కొమరయ్య గారి విగ్రహాన్ని తాకే ప్రయత్నం చేసినా, తొలగించడానికి అడుగు ముందుకేసినా యాదవ సమాజం తీవ్ర ప్రతిఘటన చూపుతుందని స్పష్టం చేస్తున్నాము. దాని వల్ల ఏర్పడే పరిణామాలకు పూర్తి బాధ్యత ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధులదే అవుతుంది. తెలంగాణ అమరవీరుల గౌరవాన్ని కాపాడటం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని, దొడ్డి కొమరయ్య గారి విగ్రహం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని యాదవ సంఘం నాయకులు స్పష్టం చేశారు.

**ఇట్లు మండల మరియు జిల్లా యాదవ సంఘం నాయకులు.**

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్లు & భవనాల శాఖ ఉప కార్య నిర్వాహక ఇంజినీరు కార్యాలయం, అశ్వాపురం

**(నేషనలిస్ట్ వాయిస్) మే 16, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండల పరిధిలోని =&దీ రహదారులపై అక్రమంగా ఏర్పాటు చేసిన విగ్రహాల తొలగింపుపై ప్రకటన అశ్వాపురం మండల పరిధిలోని రహదారి డివైడర్లు పై కొన్ని ప్రాంతాలలో అనుమతి లేకుండా విగ్రహాలు, నిర్మాణాలు ఏర్పాటు చేసిన విషయం రోడ్లు & భవనాల శాఖ దృష్టికి వచ్చింది. ఇటువంటి అక్రమ ఆక్రమణలు తెలంగాణ హైవేస్ యాక్ట్, 1961 ప్రకారం నేరం కిందకు వస్తాయి. ఇవి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి, ప్రమాదాలకు దారితీస్తున్నాయి. అలాగే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎటువంటి ఎన్‌క్రోచ్‌మెంట్ తొలగింపైనా తగిన నోటీసు, విచారణ ద్వారా చేపట్టాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో రోడ్లు & భవనాల శాఖ, అశ్వాపురం సబ్ డివిజన్ వారు గుర్తించిన అక్రమ విగ్రహాల నిర్వాహకులకు 7 రోజుల షో-కాజ్ నోటీసులు జారీ చేస్తున్నాము. నోటీసులో పేర్కొన్న గడువులోపు సదరు విగ్రహాలను స్వయంగా తొలగించుకోవాల్సిందిగా కోరడమైనది. నిర్ణీత గడువులోపు స్పందించని పక్షంలో, తెలంగాణ హైవేస్ యాక్ట్ సెక్షన్ 12 & 13 ప్రకారం శాఖ సిబ్బంది మరియు పోలీస్ సహకారంతో విగ్రహాలను తొలగించి, అందుకు అయిన ఖర్చును సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేయడం జరుగుతుంది. ప్రజలందరూ రహదారుల భద్రత దృష్ట్యా సహకరించాలని, ఎవరైనా అక్రమ ఆక్రమణలు చేసినట్లు గమనిస్తే వెంటనే =&దీ శాఖ కు తెలియజేయాలని కోరడమైనది.

**డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రోడ్లు & భవనాల శాఖ అశ్వాపురం సబ్ డివిజన్.**

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం

**శ్రీమతి సోనియా గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**

ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో కేకే కమిటీ జీవో విడుదల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం జీ.వో ఆర్డి నంబర్ 679 ను జారీ చేసినందుకు, ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె.వి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న ఉద్యమకారుల చిరకాల కోరిక నెరవేరుతున్న సందర్భంగా ఉద్యమకారులంతా చాలా ఆనందంతో ఉన్నారు గాని, కమిటీ యొక్క విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని కాలయాపన చేయకుండా శ్రీకృష్ణ కమిటీ లాగా ఊరూ,ఊరూ వాడ,వాడ తిరిగి ఉద్యమకారులను, నాయకులను నేరుగా కలిసి గుర్తింపు కార్డులను జారీ చేసి తుది నివేదికను తయారుచేసి తక్కువ టైంలో ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , గుంతేటి వీరభద్రం,పగడాల నరేందర్,బచ్చల పద్మాచారి,షేక్ అబ్బాస్,బత్తిన మధుగౌడ్, లింగనబోయిన సతీష్,కూరపాటి సుశీల , రవిచంద్ర చౌహాన్, బాలిన భాస్కర్ రెడ్డి,దరిపల్లి వీరబాబు,మోత్కురి వేంకటేశ్వరా చారి,భుక్య శ్రీనివాస్ నాయక్, దొడ్డ శ్రీనివాస్ రెడ్డి,కోడిరెక్క ఉమాశంకర్,గాజుల రవి కుమార్,ఆసిఫ్,బురాన్,కోటేశ్ యాదవ్,రెడ్డబోయిన వరలక్ష్మి ,గ్లోరి,కమలమ్మ ధనలక్ష్మి ,స్వరూప,కోసూరి వీరబాబు ,పగడాల నాగరాజు, పగడాల శీను ,గాలి రాము, ఇనుప శీను ,లంజేపల్లి బాబు ,నార్పొంగు వెంకట్ ,పరికపెల్లి ఎల్లయ్య ,ఎస్ కే యాకూబ్, సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి పొన్నం హామీని పట్టించుకోని అధికారులు...!

**వరద ముప్పు తొలగిస్తామన్న హామీ ఏమైంది..?**
**పాత రోడ్డు తొలగించకుండా కొత్త రోడ్డు నిర్మాణం...**
**వర్షాకాలంలో మళ్లీ ముంపు భయంతో ప్రజలు ఆందోళన...**
**పచ్చిమట్ల రవీందర్ గౌడ్..**
**బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి**

**హుస్నాబాద్, నేషనలిస్ట్ వాయిస్**

హుస్నాబాద్ మున్సిపాలిటీలో 14వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటించకుండా కాంట్రాక్టర్, మున్సిపల్ ఏఈ వ్యవహరిస్తున్నారని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. గత వర్షాకాలంలో వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు మళ్లీ అదే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందన్నారు. పాత సీసీ రోడ్డు తొలగించకుండా దానిపైనే కొత్త సీసీ రోడ్డు వేయడం వల్ల రోడ్ల ఎత్తు పెరిగి వర్షపు నీరు ఇండ్లలోకి చేరే పరిస్థితి ఏర్పడుతుందని 14వ వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాత్రికి రాత్రే నాణ్యతలేని పనులు చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన రూ.10 కోట్ల అభివృద్ధి నిధులు వెనుకబడిన వార్డులకు వినియోగించాల్సి ఉండగా, ఇప్పటికే అభివృద్ధి చెందిన ప్రాంతాల్లోనే పనులు చేపడుతున్నారని ప్రశ్నించారు.



నాణ్యత నియంత్రణ అధికారులు కూడా పనులను పరిశీలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గతంలో నిర్మించిన డ్రైనేజీలు, సీసీ రోడ్లు కొట్టుకుపోవడం, గుంతలు ఏర్పడటం అధికారుల పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రజాధనం దుర్వినియోగంపై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గత వర్షాకాలంలో 3వ వార్డు వినాయక వీధి, మెయిన్ రోడ్డు, 15వ వార్డు ప్రాంతంలో వరద ముప్పు తొలగిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అభివృద్ధి పూర్తైన వార్డుల వివరాలు ప్రజలకు వెల్లడించి, వెనుకబడిన వార్డులకే నిధులు కేటాయించాలని బీఎస్పీ పార్టీ తరపున కోరారు.

# కార్మిక కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్

**గుండెపోటుతో మరణించిన కార్మికుడి కుటుంబానికి 5 లక్షల 50 వేల రూపాయల నష్టపరిహారం అందజేత**

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్:**

కార్మిక రంగానికి పెద్దపీటవేస్తూ వారి సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరో సారి కార్మిక రంగం పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. గుండెపోటుతో మరణించిన కాంట్రాక్ట్ కార్మికుడి కుటుంబానికి పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు.వివరాల్లోకి వెళ్తే..ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం పారిశ్రామికవాడలో గల స్మార్కో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కాంటాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్న కృష్ణారెడ్డి (35) మూడు రోజుల క్రితం పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న సమయంలో గుండెపోటుతో మృతి చెందాడు. అత్యంత నిరుపేద కుటుంబం నేపథ్యం కలిగిన కృష్ణారెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశ్రమ యాజమాన్యంతో చర్చించారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పరిశ్రమ యాజమాన్యం 5 లక్షల రూపాయలు నష్టపరిహారంతో పాటు 50 వేల రూపాయలు అంత్యక్రియల ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు.ఈ మేరకు శనివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం డబ్బులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక నేపద్యం నుండి రాజకీయాల్లోకి వచ్చిన తనకు కార్మికుల కష్టనష్టాలు తెలుసునని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కార్మిక రంగానికి



ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల భద్రతకు పెద్దపీట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా పటాన్చెరు అధ్యక్షులు సుధీర్ రెడ్డి, పాశమైలారం వైస్ చైర్మన్ రాఘవరెడ్డి, ప్రతినిధులు ఆనంద్ రెడ్డి, శ్రీనివాస్, రమేష్, రమణారెడ్డి. లక్ష్మణరావు, సురేష్. రంజిత్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, చంద్రశేఖర్, మధు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖమ్మం విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకురావాలి

**రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా తీర్చిదిద్దాలి**
**రోటరీ నగర్ విజయ డెయిరీకి మరమ్మతులు**
**అన్ని హంగులతో ఆధునికరణ**
**ఖమ్మం జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల**

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే 16**

ఖమ్మం విజయ డెయిరీకి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని, రాష్ట్రంలోనే ఆదర్శ డెయిరీగా నిలిచేలా సమగ్ర అభివృద్ధి చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రోటరీ నగర్‌లో ఉన్న విజయ డెయిరీ భవనానికి తక్షణ మరమ్మతులు చేపట్టి, ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. శనివారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె. చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంత్రి పాడి పరిశ్రమ అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఖమ్మం జిల్లాలో పాల ఉత్పత్తి, సేకరణ, రైతులకు లభించే మద్దతు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

**ఉమ్మడి రాష్ట్రంలో విజయ డెయిరీ వైభవం**

ఉమ్మడి రాష్ట్ర కాలంలో విజయ డెయిరీ రోజుకు పదివేల లీటర్ల పాల సేకరణతో కళకళలాడేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు. రైతులకు నమ్మకమైన సంస్థగా నిలిచిన విజయ డెయిరీ మళ్లీ అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమకు అపార అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతుల్లో విశ్వాసం పెంపొందించేలా పారదర్శక విధానాలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.
ఖమ్మం డెయిరీ ఆధునీకరణపై మంత్రి దృష్టి ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. సమర్థులైన అధికారులు రైతుల సమస్యలను సానుభూతితో అర్థం చేసుకుని వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పాల సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడం, పాల రవాణా మార్గాలను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించడం, మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా పాడి పరిశ్రమకు కొత్త ఊపిరి పోయాలని అభిప్రాయపడ్డారు.మహిళా సాధికారతతో



పాడి పరిశ్రమకు బలం.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా పాల సేకరణను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సూచించారు. పాడి రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలు అందేలా అధికారులు సమన్వయం చేయాలని ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ముల్కనూర్ డెయిరీ అభివృద్ధి నమూనాను వివరించగా మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ముల్కనూర్ నమూనాను మించి ఖమ్మం జిల్లాలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని, గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాల ఉత్పత్తి పెంపుకు కార్యాచరణ.జిల్లాలో పశువుల సంఖ్యను పెంచడం ద్వారా పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. పాల ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు మెరుగైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతుల విశ్వాసమే విజయ డెయిరీ బలం.మంత్రి ఆలోచనలకు అనుగుణంగా విజయ డెయిరీ ఇప్పటికే అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసిందని చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన పాల సేకరణకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, అత్యంత పారదర్శకంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, సహకార శాఖ రిజిస్ట్రార్ రాహుల్ రాజ్, విజయ డెయిరీ జనరల్ మేనేజర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్కరించి

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలి

చమురు సంస్థల కార్పొరేట్ దోపిడీని తక్షణమే ఆపాలి

ఇంధన ఉత్పత్తులను వెంటనే జీఎస్టీ పరిధిలోకి తేవాలి

రేషన్ దుకాణాల ద్వారా అన్ని రకాల నిత్యావసరాలు సరఫరా చేయాలి

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో సామాన్యుడిపై మోయలేని భారం

పెంచిన ధరలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తాం

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 16.**

కొత్తగూడెం: నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య విమర్శించారు. దేశంలో పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ - ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్యుడిపై మోయలేని భారం పడుతోందని, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే అదుపు చేయాలని కోరారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా దేశంలో మాత్రం చమురు సంస్థల కార్పొరేట్ దోపిడీ సాగుతోందని, దీనిని అరికట్టడానికి ఇంధన ఉత్పత్తులను వెంటనే జీఎస్టీ పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. వంటగ్యాస్ ధరను తగ్గించి, గతంలో ఉన్న సబ్సిడీని పునరుద్ధరించాలన్నారు. పేదలను ఆదుకునేందుకు రేషన్ దుకాణాల ద్వారా అన్ని రకాల నిత్యావసరాలను సరఫరా చేయాలని, లేనిపక్షంలో పెంచిన ధరలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల రమేష్, పార్టీ, ప్రజాసంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు మాచర్ల శ్రీనివాస్, ఎండి యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, గుమ్మడెల్లి దుర్గయ్య, ఖయూమ్, లక్ష్మీనారాయణ, ధన్రాజ్, ఇర్ఫాన్, జహీర్, షాహీన్, రసూల్ బడుగు భాస్కర్, ఆరేల్లి కృష్ణ, అజయ్, బాబు జానీ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు సరికాదు

## - బిజేపి మల్లాపూర్ మండల శాఖ

**నేషనలిస్ట్ వాయిస్ మల్లాపూర్ మే 16**

జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాల నిర్మాణం కోసం జగిత్యాల జిల్లా కేంద్రం లో స్థలాన్ని కేటాయించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ ఎన్ని సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా స్థలం కేటాయించకపోడంతో వారు ధర్మ దీక్షకు పిలుపు ఇవ్వగ అట్టి దీక్షకు తెలంగాణ పోలీస్ జగిత్యాల జిల్లా ఎస్పీ అనుమతి నిరాకరించారు. అందుకు గాను జగిత్యాల ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు మల్లాపూర్ మండలం నుండి బయలు దేరే సమయంలో పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసారు. ఈ అరెస్ట్ లో వేంపెల్లి సర్పంచ్ రాజేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పందిరి నాగరాజు,మండల బీజేపీ ఉపాధ్యాయులు లవంగ శివ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ముద్దం సత్యనారాయణ, ఉట్నూరి చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు ఇట్టి అరెస్టులను మల్లాపూర్ బీజేపీ మండల శాఖ తీవ్రంగా ఖండిచింది.



# నూతన తహసీలార్ద్ ను కలిసిన మొగిలిపేట కాంగ్రెస్ నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్ మల్లాపూర్ మే16**

మల్లాపూర్ మండలానికి నూతనంగా వచ్చిన తహసిల్దార్ శ్రీ రామ్ చందర్ నాయక్ ను మొగిలిపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సంధర్భంగా గ్రామంలోని పలు సమస్యల పై చర్చించామని వారు తెలిపారు. వారిలో నాయకులు గోల్కొండ రమేష్ , దండవేని రాజేంధర్ , ఎలేటి జలపతి రెడ్డి, వర్ధ సురేష్ తదితరులున్నారు.



# చెరువులు, కాలువల మరమ్మత్తు పనులకు శ్రీకారం

## జిన్నవారి కుంట, 22ఆర్ కెనాల్, శ్రీరామ సరోవరం పనుల ప్రారంభం

**పెద్దపల్లి జిల్లా: 16 మే నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామ పరిధిలోని జిన్నవారి కుంట, పెంకల వాగుపై ఉన్న 22ఆర్ కెనాల్, జాఫర్‌పేట వద్ద గల శ్రీరామ సరోవరం ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వెన్నంపల్లి సర్పంచ్ కలవేన రమ-రమేష్ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సంబంధిత మరమ్మత్తు పనులపై నివేదిక తెప్పించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారు.జిన్నవారి కుంట మరమ్మత్తుల కోసం రూ.9.20 లక్షలు, పెంకల వాగుపై 22ఆర్ కెనాల్ మరమ్మత్తుల కోసం రూ.6.80 లక్షలు, శ్రీరామ సరోవరం ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం రూ.2.70 లక్షలు మంజూరయ్యాయి. నిధులు విడుదల కావడంతో ఎమ్మెల్యే విజ్జన్న ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ సైట్‌కు వెళ్లి టెంకాయ కొట్టి పునరుద్ధరణ పనులను ప్రారంభించారు.ఈ మరమ్మత్తు పనులు పూర్తయితే సాగునీటి సమస్యలు చాలా వరకు తగ్గి రైతులకు ప్రయోజనం చేకూరనుందని గ్రామస్థులు తెలిపారు. వర్షాకాలానికి ముందే పనులు ప్రారంభించడంతో చెరువులు, కాలువలు బలోపేతం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోని ఈ ప్రాంత జలవనరుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలవేన రమ-రమేష్, బిసగోని తిరుపతి, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విబిజీ రామ్ జీ పనులను పరిశీలించిన ఎంపీడీవో దీపిక

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 16.**

బయ్యారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీలో విబిజీ రామ్ జీ పనులను ఎంపీడీవో దీపిక శనివారం పరిశీలించారు.పనుల నిర్వహణ,కూలీల హాజరు,సౌకర్యాలపై ఆరా తీశారు.జాబ్ కార్డులు కలిగిన ప్రతి కూలీ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు.ఎండల తీవ్రత దృష్ట్యా కూలీలకు తాగునీరు,విశ్రాంతి వంటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ పరిశీలనలో సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్,ఏపిఓ సజన్,టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్అసిస్టెంట్,సిబ్బంది,గ్రామ కూలీలు పాల్గొన్నారు.



# చౌదర్పల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

- రూపాయిలో 10 శాతం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా.
- ఎన్ ఎన్ ఆర్ యువసేన నాయకుడు నాయిని నవీన్ రెడ్డి వెల్లడి

**ఇబ్రహీంపట్నం, 16 మే నేషనలిస్ట్ వాయిస్**

రంగారెడ్డి జిల్లా, యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్‌లో శనివారం సమాజ సేవకుడు నాయిని నవీన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎన్ఎన్ఆర్ యువ సేన సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి సినీ నటుడు మిమిక్రీ శివాజీ పాల్గొన్నారు , ఆయా గ్రామాల యువ నాయకులు, వివిధ యువజన సంఘాల నాయకులు పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని నవీన్ రెడ్డి మాట్లాడుతూ. చౌదర్పల్లి గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని తాను సంపాదించిన రూపాయిలో 10 శాతం గ్రామ అభివృద్ధి కొరకై కృషి చేస్తానని ముఖ్యంగా యువత అభివృద్ధి కొరకు పాటుపడతారని అలాగే గంజాయి డ్రగ్స్ ఆన్లైన్ గేమ్స్ వాటికి యువత దూరంగా ఉండాలని సూచించారు తద్వారా జీవితంలో అభివృద్ధి చెందడానికి వీలు పడుతుందని తెలిపారు. ఏం ఎన్ జె. గవర్నమెంట్ క్యాన్సర్ హాస్పిటల్ వారికి పట్టణ సేవలకు కృతజ్ఞతగా 200 మందితో బ్లెడ్ డొనేట్ చేశారు. ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ వారు మాట్లాడుతూ. సోషల్ సర్వీస్ ద్వారా బ్లడ్ డొనేషన్ చేయడం ఎంతో మంది ప్రాణాలను కాపాడుకోవచ్చని నాయిని నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన డైరెక్టర్ మద్దూరి కృష్ణారెడ్డికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, యువకులు పురస్కారాలు అందజేసి, నవీన్ రెడ్డి ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమలు చేయటం వల్ల సమాజం లో సంఘకీర్తి పెంచే విధంగా నిలస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సినీ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల యువత, తదితరులు పాల్గొన్నారు.






# వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు

**వెల్గటూర్ మే16 (నేషనలిస్ట్ వాయిస్)**

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ల తిరుపతి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు శిబిరంలో విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను, వసతులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి వేసవి శిబిరాల్లో పాల్గొని తమలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఈ శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని, సమయాన్ని వృథా చేయకుండా ఇక్కడ నేర్పించే అంశాలను నేర్చుకోవాలని కోరారు.శిబిర నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు.అనంతరం క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు గంద్ర ప్రతాప్ రావు,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుధారి రమేష్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు,బిసి సెల్ అధ్యక్షుడు బందెల ఉదయ్ గౌడ్,వార్డ్ సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి,నక్క సురేష్,స్థానిక నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,రేకుంట నర్సయ్య,బొడ్డు సంతోష్,గుమ్ముల అజయ్,దుంపటి సత్యం,మూగల రమేష్,మన్నె జితేందర్, నేరెళ్ళ బుచ్చయ్య, గుమ్మడి శ్రీహరి,ఆశా వర్కర్లు, శిక్షకులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.



# తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరి కృషి అవసరం

## తెలుగు అకాడమి ఛైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

**హన్మకొండ మే 16 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రం విద్య, వైద్యం తదితర రంగాలలో మరెంతో సాధించాల్సి ఉందని, ఇందుకు ప్రభుత్వ కృషితో పాటు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలుగు అకాడమీ ఛైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అన్నారు. హనుమకొండ వృద్ధుల డే-కేర్ సెంటర్‌లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ, రాష్ట్ర సాధన కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని ఆయన అన్నారు. అయితే రాష్ట్రం సిద్ధించిన తర్వాత వచ్చిన పాలకులు ప్రజల కంటే వారి అనుచరుల లబ్ధికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ తర్వాత అంతటి ప్రాధాన్యత కలిగిన వరంగల్ ప్రాంతాన్ని ఆరు ముక్కలుగా చేసి అభివృద్ధికి దూరం చేశారని విమర్శించారు. కుట్రపూరితంగా వరంగల్, హనుమకొండలను వేరు చేయడం వల్ల ఈ ప్రాంతం పట్టు కోల్పోయిందని, ట్రై సిటీగా పేరొందిన ఈ ప్రాంతాలను తిరిగి ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని కోరారు.

**తెలుగు భాషాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం:**

చాలా కాలంగా తెలుగు భాషకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని, గతంలో అకాడమీని సరైన మార్గంలో నడిపించే ప్రయత్నాలు జరగలేదని ప్రొఫెసర్ వెంకటనారాయణ పేర్కొన్నారు. ప్రస్తుతం భాషాభివృద్ధికి, తెలుగు ప్రాశస్త్యాన్ని కాపాడటానికి అందరి సహకారంతో గట్టి ప్రయత్నాలు మొదలుపెట్టామని స్పష్టం చేశారు.మరో ముఖ్య అతిథి డాక్టర్ బన్న ఆయిలయ్య మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగి, ప్రతి ఉద్యమానికి ఊపిరిగా నిలిచే కూరపాటి వెంకటనారాయణ గారిని తెలుగు అకాడమీ ఛైర్మన్‌గా నియమించడం వరంగల్ ప్రాంత ప్రజలందరికీ గర్వకారణమని కొనియాడారు. యూనివర్సిటీలో విద్యార్థుల, అధ్యాపకుల సమస్యలపై ఆయన ఎల్లప్పుడూ న్యాయపోరాటాలు చేస్తూ అండగా నిలిచారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమానికి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య అధ్యక్షత వహించారు. వయోవృద్ధుల సంక్షేమ ఫోరం అధ్యక్షులు డాక్టర్ ఆన్సూరి చంద్రమౌళి, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీమతి టి. సుజాత కుమారి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వల్లంపట్ల నాగేశ్వర్ రావు, ఒరుగుల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షులు కజాంపురం దామోదర్, డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. అలాగే అసోసియేషన్ ఉపాధ్యక్షులు నాగులగాం నర్సయ్య, రిటైర్డ్ ఎస్ఐ రాజమౌళి, కార్యవర్గ సభ్యులు మార్క రవీందర్ గౌడ్, కొండబత్తిని రాజేందర్, గంటి సాంబయ్య, చిదిరాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284



# పేద ప్రజలపై అధిక భారం మోపి దోచుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా?

**పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి**

**సిపిఐ మండల కార్యదర్శి, బంధు మహేందర్**

**తొర్రూర్ గాంధీ సెంటర్ లో సిపిఐ ధర్నా**

తొర్రూర్ : మే16(నేషనలిస్ట్ వాయిస్)

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారం మోపిందని, కేంద్ర సర్కార్ వైఫల్యంతోనే దేశంలో ధరల పెరుగుదల అని శనివారం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల తగ్గించాలని డిమాండ్ చేస్తూ తొర్రూర్ గాంధీ సెంటర్లో ధర్నా నిర్వహించిన సి.పై ఐ నాయకులు. సిపిఐ సీనియర్ నాయకులు ఓమా బిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్ మాట్లాడుతూ కేంద్ర లో మోడీ ప్రభుత్వం రోజురోజుకు ధరలను పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో పాటు రవాణా చార్జీలు కూడా పెరుగుతాయని, దీంతో పేద ప్రజలుఇబ్బందులపాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలెండర్ల ధరలను రూ. 993 పెంచడంతో డొమెస్టిక్ సిల్లిండర్ రూ.3100కు చేరుకున్నదని, గృహ అవసరాల గ్యాస్ సిలెండర్ పై రూ.50 పెంచడం, అలాగే పెట్రోల్, డీజీల్ మీద లీటరు రూ. 3, పెంచడం జరిగిందని, దీంతో ప్రజల మీద మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ఉందని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంచిన పెట్రోల్, డీజీల్, గ్యాస్ సిలెండర్ ధరల వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్భణం పెరిగి ప్రజలపై ఆర్థిక భారాలు పడతాయని అన్నారు. అమెరికా- ఇరాన్ యుద్ధం వలన భారతదేశానికి ఎలాంటి ప్రమాదం లేదని, చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నట్లనిదుయ్యబట్టారు. వాహనదారులను, పేద ప్రజలను కేంద్ర ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తుందని విమర్శించారు. పేద ప్రజలపై అధిక భారం మోపి దోచుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఆగ్రహానికి కేంద్ర ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ దర్న కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి.మల్లయ్య,ఆర్. యాకయ్య,తోట్టే కుమార్,పనకర కూమర్, వి.వెంకన్న, ఎన్ మహేందర్, రాజు,వీరన,జంగయ్య రమేష్,యాకన్నా తదితరులు పాల్గొన్నారు



# కరెంట్ షాక్‌తో మృతి చెందిన బర్రెలకు ప్రభుత్వ నష్టపరిహారం అందజేత!!

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు!!**

నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి

వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన బర్రెల యజమానులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందజేశారు. అక్టోబర్ 24న పూసల చెరువు సమీపంలో జరిగిన ఈ ఘటనలో మొత్తం 8 బర్రెలు మృతి చెందాయి. దీంతో తీవ్రంగా నష్టపోయిన రైతులు తమకు ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ని కోరారు. రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న చిన్నారెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి బాధిత రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టారు. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు ఒక్కో బర్రెకు రూ.40 వేల చొప్పున నష్టపరిహారం మంజూరు చేశారు. ఈ సందర్భంగా మద్దులకొల్ల మల్లయ్య భార్య గీతకు రూ.2,40,000 చెక్కును, భాస్కర్ రెడ్డికి రూ.80,000 చెక్కును డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి విద్యుత్ శాఖ తరపున జిల్లెల తిరుపతి రెడ్డి , గ్రామ సర్పంచ్ కావలి జ్యోతి గోపాల్ కలిసి శనివారం రోజు అందజేశారు. ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించినందుకు బాధిత రైతులు గీత, భాస్కర్ రెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వం మరియు చిన్నారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకా రెడ్డి, రంగారెడ్డి, కురుమయ్య, కురువమ్మ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# జగనణన అధికారులకు వ్యక్తిగత, ఆర్థిక సమాచారం ఇవ్వొద్దు - తహసీల్దార్ నాగరాజు

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 16.



జనగణన కొనసాగుతున్న తరుణంలో ప్రజలను అప్రమత్తం చేస్తూ రెవెన్యూ శాఖ మీ సమాచారం,మీ హక్కు,మీ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని బయ్యారం మండల తహసీల్దార్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జనగణన అధికారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ 'ఈ వివరాలు' ఇవ్వకూడదని స్పష్టం చేశారు.ఈ మేరకు ప్రత్యేక జాబితా విడుదల చేస్తూ ఇలాంటి వివరాలు అడిగినా, బలవంతం చేసినా వారిపై ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు.రెండు దశల్లో జనగణన జరగనుండగా తొలి దశలో ఇండ్ల జాబితా,ఇండ్ల గణన 2026 మే చేపట్టారు.రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా గణన చేయనున్నారు.ఈ నేపథ్యంలో అధికారులు ఇంటింటికీ తిరిగి వివరాలు నమోదు చేస్తున్నారన్నారు. ఇళ్లు,కుటుంబ సభ్యులు,వారి మధ్య సంబంధం ఇలాంటి వివరాలతో పాటు సౌకర్యాలపైనా వివరాలు నమోదు చేసుకోనున్నారు.కాగా ఇదే అదునుగా కొందరు సైబర్ నేరగాళ్లు జనాభా లెక్కల పేరిట వ్యక్తిగత వివరాలు అడిగి తెలుసుకునే ప్రమాదం లేకపోలేదని ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. వ్యక్తిగత,ఆర్థిక వ్యవహారాలు,బ్యాంకు ఖాతాలు ఎట్టి పరిస్థితుల్లో చెప్పొద్దని స్పష్టం చేశారు.రెవెన్యూ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఆధార్ కార్డు నెంబర్,పాన్ కార్డు నెంబర్,బ్యాంకు ఖాతా వివరాలు,డెబిట్ కార్డు వివరాలు,క్రెడిట్ కార్డు వివరాలు,పిన్,సీవీవీ నంబర్లు,ఓటీపీలు పాస్ వర్డ్స్ షేర్ చేసుకోవద్దని స్పష్టం చేశారు.వ్యక్తిగత,బ్యాంకింగ్, ఫైనాన్షియల్ వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ జనగణన అధికారులకు ఇవ్వవద్దని సూచిస్తూ ఏదైనా ఫిర్యాదు చెయ్యాలంటే మండల తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని లేదా రెవెన్యూ శాఖ హెల్ప్ లైన్ నంబర్ 040-23456789 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఆరు బయట నిద్రించేవారు జాగ్రత్త - గార్ల బయ్యారం సీఐ రవీందర్

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 16.



వేసవి సెలవులు కావడంతో చాలా మంది సొం తూర్లకు,విహార యాత్రలు, తీర్థ యాత్రలకు వెళ్లే సమయంలో ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోతున్నట్లు, ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను అరికట్ట వచ్చని గార్ల బయ్యారం సీఐ రవీందర్ పేర్కొంటున్నారు.ఈ విషయమై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.పోలీస్ శాఖ ప్రజలకు పలు సూచనలు చేస్తున్నట్లు తెలిపారు.ఆరు బయట,మిద్దెలపై నిద్రించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలి.ఇంటికి ఒకటికి రెండు తాళాలు వేసుకోవాలి.బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట నిద్రించ వద్దు.ఇంట్లో పడుకున్నా కిటికీలు తెరిచి ఉండే వైపు పడుకోకూడదు.వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కలను కట్టేయాలి.ఇంట్లో ఏదైనా శబ్దం, అలికిడి వినిపించినా వెంటనే అప్రమత్తమవ్వాలి.అలసత్వం ప్రదర్శించవద్దు.ఊరికి వెళ్లే సందర్భంలో అనుమానాస్పద వాహనాల్లో ప్రయణించవద్దు దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నంబర్లను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపలన్నారు.రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వస్తే వారి వివరాలు తెలుసుకొని నమోదు చేసుకోవడం మంచిది. అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని, ఇంట్లోని బంగారు నగలు,నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమం.పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ తమ వద్ద ఉంచుకోవాలన్నారు. వేసవిలో చోరీల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాట్లు తెలిపారు.వీధుల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.వారిని అదుపులోకి తీసుకొని విచారించడం వల్ల దొంగల బారి నుంచి కాపాడే అవకాశం ఉంటుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే దొంగతనాలు జరుగకుండా నివారించవచ్చని సీఐ రవీందర్ తెలిపారు.

# బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం

**- చట్టం తన పని తాను చేసుకుంటుంది**

**- బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు**

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మే 16.




తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నాయని బిజెపి పార్టీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు.శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్,ఆయన కుమారుడు భగీరథ్ విషయంలో రెండు పార్టీలు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు.కాంగ్రెస్ అంటేనే రెడ్ల పార్టీ అని,బిఆర్ఎస్ దొరల పార్టీ అని,కానీ బిజెపి మాత్రమే బిసి, బడుగు బలహీన,పీడిత వర్గాల పక్షాన నిలిచే పార్టీని ఆయన స్పష్టం చేశారు. ఒక బిసి నాయకుడిగా ఎదిగి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ పై ఓర్వలేకనే ఈ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.చట్టానికి ఎవరూ చుట్టం కాదని,తప్పు ఎవరు చేసినా తప్పేనని, తన కొడుకు దోషిగా తేలితే శిక్షకు అర్హుడని స్వయంగా బండి సంజయ్ భాహాటంగా ప్రకటించినా..ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని అన్నారు.

# పాతపాల్వంచ లోని శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ఘనంగా 13వ వార్షికోత్సవ పూజలు

**పూజల్లో పాల్గొన్న డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల దంపతులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 16.

పాత పాల్వంచ 13వ వార్షికోత్సవ సందర్భముగా పాతపాల్వంచలోని ప్రసిద్ధి చెందిన శ్రీ షిర్డీ సాయిబాబా భజన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు చిలుకూరి దినకరశాస్త్రి దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కృష్ణవేణి దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు గణపతి పూజ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో లిరాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు పాల్గొని, పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాలలో దేవాలయం వ్యవస్థాపకులు ముత్యాల కోటేశ్వరరావు, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, కట్టా నర్సింహారావు, వెంకట కృష్ణ, గూడపాటి నాగేశ్వరరావు, ఉపశ్రీ, కృష్ణవేణి, జయలక్ష్మి, మాచవరపు లక్ష్మి, రాఘవమ్మ, కృష్ణకుమారి, మధురవాణి, సామ్రాజ్యం , విజయరాణి, స్వరూపరాణి, వరలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి ఎస్కే సాబీర్ పాషా

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కావాలి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 16.

మణుగూరు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో సీపీఐ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు.శనివారం మణుగూరులో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధిలో సీపీఐ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు.సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ, రైతుల వద్ద నుంచి ప్రభుత్వం నేరుగా వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లా , మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి మే 16.

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 12 లో ఉన్నటువంటి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని వారి అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి, ఎస్ కే సాహిద్ పాల్గొనడం జరిగింది.



# ఇంధన ధరల పెంపుపై సీపీఐ నిరసన

గార్ల, మే 16 నేషనలిస్ట్ వాయిస్




పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారం మోపుతోందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ విమర్శించారు. సీపీఐ పిలుపులో భాగంగా గార్ల చేపల మార్కెట్ సెంటర్‌లో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంధన ధరల పెరుగుదలతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులు, ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు అధికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న అధిక పన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ, ధరలు తగ్గించే వరకు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్, ధూపాటి జనార్దన్ భీమ్లా తదితరులు పాల్గొన్నారు.

# చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

## మన ప్రాంతం మన బాధ్యత పేరుతో బ్రోచర్ విడుదల

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మే 16**

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు ఆయన మున్సిపాలిటీ పాలకవర్గం, మున్సిపల్ కమిషనర్ మల్లేశంతో కలిసి శనివారం నాడు 10 అంశాలతో కూడుకున్న " మన ప్రాంతం- మన బాధ్యత" అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు... చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు. ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని, చండూరు పరిశుభ్రత మరియు అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరు అభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు.

**ప్రధాన అంశాలు:**

1. మెయిన్ రోడ్లమీద ఫ్లెక్సీలు నివారించుట 2. మెయిన్ రోడ్డుపై చెత్త/ మట్టి కుప్పలు వేయకుండుట 3. పందుల నివారణ కొరకు చర్యలు 4. మెయిన్ రోడ్లమీద వ్యాపార నిర్వహించే తోపుడు బండ్లు లేదా ఇతర వ్యాపార సముదాయాలను తొలగించుట 5. నీటి వినియోగం 6. ఖాళీ స్థలాలలో పరిశుభ్రత 7. కొత్త నిర్మాణాలు గృహ, వాణిజ్య అన్ని పనులు చెల్లించుట 8. సింగల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ 9. వన మహోత్సవం 10. పబ్లిక్ టాయిలెట్స్/ మరుగుదొడ్లు మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలుపెట్టాలని తెలిపారు. మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని,చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు.మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా చర్యలు ప్రారంభమయ్యాయని, పెంపకం దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుడు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా కాగితము మరియు బట్ట సంచులను వాడాలని తెలిపారు.కొత్తగా నిర్మిస్తున్న గృహములకు అనుమతిని తీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణం దారులు ట్రేడ్ లైసెన్సులు




తీసుకోవాలన్నారు.ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వీటితోపాటు ప్రజలు సెల్ ఫోన్ లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని,టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని,డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిసే తెలిస్తే పోలీసులకు తెలపాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని పైన తెలుపబడిన అన్ని అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు.వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు.ఇప్పటికే పరిశుభ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని,వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని, మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని,త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ,ప్రజల మన్ననలు పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ మల్లేశం,కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్,బుషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు,కోడి సుష్మా వెంకన్న,కలిమికొండ పారిజాత జనార్ధన్,కటకం రమేష్,కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల వెంకన్న, షరీఫ్,సాయిరాం,అరవింద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# పశువుల అక్రమ రవాణపై చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలి - అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్

- చెక్‌పోస్టుల వద్ద 24 గంటల అప్రమత్తంగా ఉండాలి.
- పెబ్బేరు పశువుల సంత, పోలీస్ చెక్‌పోస్ట్ తనిఖీ.
- వెటర్నరీ అనుమతి పత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలి

**పెబ్బేరు మే16 నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ పశువుల అక్రమ రవాణా జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా, ఐపీఎస్., అన్నారు . పశువుల అక్రమ రవాణాను అరికట్టడంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. శనివారం రోజు అదనపు ఎస్పీ శ్రీ రాజేష్ మీనా, ఐపీఎస్., వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టణ కేంద్రంలో ప్రతి శనివారం భారీ స్థాయిలో నిర్వహించే పశువుల సంతను ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసి అక్కడి భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణ తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. పశువుల రవాణా చేసే వ్యక్తుల వద్ద తప్పనిసరిగా వెటర్నరీ అధికారుల అనుమతి పత్రాలు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని, ఎవరు కూడా విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా చెక్‌పోస్ట్ విధుల్లో ఉన్న సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారంతోనే పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టగలమని, అనుమానాస్పద వాహనాలు లేదా అక్రమ రవాణా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అదనపు ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వాసవి మాత ఆలయంలో వైశాఖ అమావాస్య వేడుకలు

**పెబ్బేరు, మే16 నేషనలిస్ట్ వాయిస్**



వైశాఖ అమావాస్య సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయ అర్చకులు కిట్టు స్వామి ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం, ఆకుల పూజ నిర్వహించి స్వామి వారిని విశేషంగా అలంకరించారు. భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం మహా మంగళహారతి స్వీకరించారు. మధ్యాహ్నం ఆర్యవైశ్య మహిళలు, పురుషులు, యువకులు, పెద్దలు హనుమాన్ చాలీసా పారాయణం చేసి మంగళహారతి నీరాజనం ఇచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో పట్టణానికి చెందిన మల్యాల అరవకృష్ణ జన్మదినం సందర్భంగా అతడి తల్లిదండ్రులు అనిల్, రవళి, నానమ్మ, తాతయ్యలు మల్యాల శ్రీనివాసులు, శోభారాణిల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలను శాలువాతో సత్కరించారు.



# మొలంగూర్‌లో ట్రాక్టర్ బోల్తా

## డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

**శంకరపట్నం మే 16 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ శివారులోని శ్రీ లక్ష్మి వైల్డ్ రైస్ మిల్ వద్ద శనివారం ఉదయం స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. వడ్ల లోడుతో వచ్చిన ఓ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడటంతో అక్కడ ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పిపోయింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామానికి చెందిన ట్రాక్టర్ వడ్ల లోడుతో మొలంగూర్ శివారులోని శ్రీ లక్ష్మి వైల్డ్ రైస్ మిల్లుకు చేరుకుంది. మిల్లులో సాధారణ ప్రక్రియలో భాగంగా ట్రాక్టర్‌ను కాంటాపైకి ఎక్కించి బరువు కొలిచారు. అనంతరం డ్రైవర్ ట్రాక్టర్‌ను ముందుకు తీసుకెళ్తుండగా కాంటా సమీపంలో ఒక్కసారిగా వాహనం అదుపుతప్పింది. దీంతో ట్రాక్టర్ రోడ్డుపక్కకు వంగి బోల్తా పడింది.ట్రాక్టర్ ఒరిగిపోతున్న విషయాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై వాహనం నుంచి బయటకు దూకేయడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. లేకపోతే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉండేదని స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో ట్రాక్టర్‌లో భారీగా వడ్లు లోడ్ అయి ఉండటంతో అక్కడ ఉన్న కార్మికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు.ఘటన జరిగిన వెంటనే మిల్ సిబ్బంది, స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బోల్తా పడిన ట్రాక్టర్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నాలు నిర్వహించారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ముందు భాగానికి స్వల్ప నష్టం వాటిల్లినట్లు సమాచారం. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ట్రాక్టర్ వేగం, అధిక లోడ్ బరువు లేదా రహదారి అసమతుల్యత కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రమాద బీమా కుటుంబానికి అండ

## టీజీబీ రీజినల్ మేనేజర్ నవీన్ కుమార్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్**

.ప్రతి ఒక్కరు బీమా చేయించుకోవాలని బీమా కష్ట కాలంలో కుటుంబానికి అండగా నిలిపిస్తుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నవీన్ కుమార్ అన్నారు. శనివారం బైంసా మండలంలోని వలేగాం గ్రామంలో బోడిగంవార్ సుశీలకు 20 లక్షల రూపాయల బీమా చెక్కును అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వాలేగాం గ్రామానికి చెందిన బోడిగం వార్ చంద్రశేఖర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బ్యాంకులో జనరల్ ఇన్సూరెన్స్ లో జిపిఏఐ పథకం ద్వారా ఈ బీమా ఉండడంతో మృతురాలి భార్యకు బీమా డబ్బులను అందించారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని సూచించారు. బ్యాంక్ అధికారులు భీమ పథకాలను తెలియజేస్తారని బ్యాంకుకు వచ్చి బీమా లేనివారు ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఎస్ఎంబి విలాస్, సిఎస్ఎం సుధీర్, బేగం బ్యాంక్ మేనేజర్ సోనీ, ఫీల్డ్ ఆఫీసర్ ఉదయ్, స్థానిక సర్పంచ్ అశోక్, దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు శ్యామ్ రావు పటేల్, మాణిక్ రావ్, నాయకులు దిగంబర్, తదితరులు పాల్గొన్నారు



# డెంగ్యూ నివారణపై శంకరపట్నంలో అవగాహన ర్యాలీ

## ప్రజలకు పరిశుభ్రతపై వైద్యశాఖ సూచనలు

**శంకరపట్నం మే 16, (నేషనలిస్ట్ వాయిస్ ) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో డెంగీ వంటి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు శనివారం ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రజలకు డెంగీ వ్యాధి నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ర్యాలీ సందర్భంగా చేతుల్లో ప్లకార్డులు, అవగాహన నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. “నీరు నిల్వ ఉండనీయొద్దు డెంగీకి దూరంగా ఉండండి”, “పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి పునాది” వంటి నినాదాలతో గ్రామస్తులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఇళ్ల పరిసరాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, పాత టైర్లు, కుండీలు, నీటి ట్యాంకులు వంటి ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయుష్ వైద్యురాలు డాక్టర్ సంధ్య మాట్లాడుతూ డెంగీ వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. అధిక జ్వరం, శరీర నొప్పులు, బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధి తీవ్రత పెరిగితే రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోవడం వంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు. డెంగీ కారణంగా ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబాలపై ఆర్థిక భారం కూడా పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్వయంగా మందులు వాడకుండా సమీప ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి




పరీక్షలు చేయించుకోవాలని కోరారు.వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి దోమల నివారణ చర్యలు, శుభ్రత కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడితే డెంగీతో పాటు మలేరియా, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులను కూడా నియంత్రించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని డెంగీ నివారణ చర్యలపై అవగాహన పెంపొందించుకున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**నేషనలిస్ట్ వాయిస్,/చిన్న శంకరంపేట మే 16**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలో సూరారం గ్రామానికి చెందిన ఎరుకలి నాగరాజు శనివారం ఉదయం అకస్మాత్తుగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని తోటి వికలాంగుల కమిటీ సభ్యులు వారి ఆత్మకు సంతాపం తెలిపి వారి అంతక్రియలకు వికలాంగుల కమిటీ తరపున 5500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో, సూరారం వికలాంగుల సంఘం అధ్యక్షుడు భూమిగారి దుర్గా గౌడ్ , ఉపాధ్యక్షుడు దాత్రిక నాగరాజు, సభ్యులు భూమి గారి సిద్ధి రాములు గౌడ్, భూమిగారి పోష గౌడ్, భూమి గారి సత్యనారాయణ గౌడ్, బాగిర్తి పల్లి వికలాంగుల సంఘం అధ్యక్షుడు చిన్న కంతుల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గరిగే రమేష్ గౌడ్, తోటి వికలాంగులు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి కి ఘన సన్మానం

**సుల్తానాబాద్, మే-16 నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నియమితులైన కందుల సంధ్యారాణి సుల్తానాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సంధ్యారాణి కి రాష్ట్ర స్థాయి బాధ్యతలు రావడం సంతోషకరమన్నారు. ఆమె నాయకత్వంలో ఓబీసీ మోర్చా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం కందుల సంధ్యారాణి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొల్లూరి సంతోష్ కుమార్, కోట నాగేశ్వర్, తీగల అశోక్ గౌడ్, వడ్లకొండ శశివర్ధన్, శేఖర్ మాస్టర్, వల్స సాయి కిరణ్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు..



# జొన్న అంబలి పంపిణీ చేసిన గందే బ్రదర్స్

**దండేపల్లి మే-16(నేషనలిస్ట్ వాయిస్ )**

దండేపల్లి మండలం మేదరిపేట గ్రామ బస్ స్టాండ్‌లో శనివారం జొన్న అంబలి పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ మరియు కిరాణం యాజమాన్యం గందే కాంతయ్య, లక్ష్మి కుమారులు గందే శ్రీనివాస్, రమేష్, సంతోష్‌లు ప్రజల ప్రశంసలు అందుకున్నారు. వేసవికాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో జొన్న అంబలి పంపిణి చేస్తున్నామని వారు తెలిపారు. వారసంత సందర్భంగా బస్ స్టాండ్ వద్ద ప్రయాణికులు, వ్యాపారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో జొన్న అంబలి సేవించి గందే బ్రదర్స్‌కు అభినందనలు తెలిపారు.



# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

**వెల్గటూర్ మే16 (నేషనలిస్ట్ వాయిస్)**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కొత్త పాత తేడా లేకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గెల్లు చంద్రశేఖర్ ఎండపల్లి మండలం రాజారాం పల్లి గ్రామంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేయాలని మంత్రి సూచించారు. గతంలో పనిచేసిన నాయకులతో పాటు కార్యకర్తలను విస్మరించకుండా పార్టీ నియమాలను లోబడి పనిచేస్తు వచ్చే ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, సర్పంచులు జి రెడ్డి మహేందర్, రెడ్డి చక్రవర్తి రెడ్డి, అమృత రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ళ తిరుపతి, యాగండ్ల గంగరాజం, ముచ్చర్ల రాజేందర్, జక్కుల కుమార్, సాగర్, బోడుక గంగయ్య, ముచ్చర్ల తిరుపతి, గూడ రాంరెడ్డి, మహేష్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆధ్యాత్మిక సాగరమైన చిట్కుల్:నీలం మధు - కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం


వైభవంగా శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీనివాస కళ్యాణం..
లోక కళ్యాణార్థం నీలం కవిత మధు దంపతుల సంకల్పం..
అర్చకుల వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా సాగిన వేడుక...
భారీగా తరలివచ్చిన భక్తజనం, పాల్గొన్న ప్రముఖులు..
గోవింద నామస్మరణతో మారుమోగిన పరిసరాలు..

**పటాన్చెరు / నేషనలిస్ట్ వాయిస్**

ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా, భక్తుల జయజయధ్వానాల మధ్య ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయం ఒక మినీ తిరుపతిని తలపించింది. శుక్రవారం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మధు ముదిరాజ్ – కవిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఫసల్వాది జ్యోతిర్వస్తు పీఠం మహేశ్వర సిద్ధాంతి శర్మ, భూపతి స్వామి గార్ల ఆశీస్సులతో సిరిసిల్ల బీటుకూరి నవీన్ ఆచార్య గారి పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా, అత్యంత వైభవంగా జరిగింది. లోక కళ్యాణార్థం, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనే సత్సంకల్పంతో నిర్వహించిన ఈ వేడుకకు భక్తజనం పోటెత్తింది. కళ్యాణ మహోత్సవం కోసం చిట్కుల్ లోని ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయం ఆవరణలో సర్వాంగ సుందరంగా భారీ వేదికను తీర్చిదిద్దారు. సిరిసిల్ల నుండి విచ్చేసిన పండిత బృందం ఈ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం నుండే మంగళ వాయిద్యాలు, వేద పఠనాలతో ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. శ్రీనివాసుడు, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పట్టువస్త్రాలు, విశేష ఆభరణాలతో అలంకరించి వేదికపైకి తీసుకురావడంతో భక్తుల గోవింద నామస్మరణతో ఆ ప్రాంతం మారుమోగిపోయింది. నీలం కవిత నీలం మధు దంపతులు సంప్రదాయబద్ధంగా పీఠంపై కూర్చుని కళ్యాణ క్రతువులో పాల్గొన్నారు. విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన ఈ వేడుకలో పుణ్యాహవాచనం, విష్వక్సేన ఆరాధన, అంకురార్పణ వంటి ఘట్టాలను అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ గావించి, ప్రవరను చదివి వినిపించారు. జీలకర్ర బెల్లం ఉంచే సమయానికి భక్తుల హర్షధ్వానాల మధ్య ఆధ్యాత్మిక ఉద్వేగం నెలకొంది. లోక రక్షకుడైన శ్రీనివాసుడు అమ్మవార్ల మెడలో మాంగల్యధారణ గావించిన ఘట్టం భక్తుల కళ్లకు కట్టినట్లుగా సాగింది. నీలం కవిత మధు దంపతులు స్వామివారికి ముత్యాల తలంబ్రాలను సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. "శ్రీవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఈ కళ్యాణాన్ని నిర్వహించామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న మాకు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఎంతో మానసిక తృప్తిని ఇచ్చిందని వివరించారు. ఎన్నికలలో గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజల చెంత ఉండి సేవలందిస్తామని వారు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ వేడుకను వీక్షించేందుకు చిట్కుల్‌తో పాటు పటాన్‌చెరు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ముత్తంగి తో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అంతకుముందు నీలం కవిత మధు దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసంలో ప్రత్యేక పూజలు, యజ్ఞాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీజీఐఐసీ చైర్మన్, డీసీసీ ప్రెసిడెంట్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పటాన్చెరు ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్, మహిళా కమిషన్ మెంబెర్ శశికళ యాదవ రెడ్డి, సిద్దిపేట ఇంచార్జ్ పూజల హరికృష్ణ, పటాన్చెరు ఏఎంసీ చైర్మన్ శివానందం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కమీషనర్, కౌన్సిలర్లు, పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి, ఐ న్ టి యూ సి జిల్లా ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, గార్లు విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తజనానికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి, స్వామివారి లడ్డుప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, కాంగ్రెస్ మండల, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.






# పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించిన మాజీవైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్


**దండేపల్లి మే-16(నేషనలిస్ట్ వాయిస్ )**

దండేపల్లి మండలం తాళ్లపేట హైస్కూల్‌లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల 3వ టాపర్లుగా నిలిచిన దర్శనాల జస్వంత్ (547), వీణ అంజుమ్ (522), అడె మహిత (519)లను తాళ్లపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుర్సెంగ కళావతి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి విద్యార్థులకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సత్తయ్య, ప్రాచీవీ రాధిక, వార్డు సభ్యులు కుడిమేత సుంగు, ఆత్రం భీంరావు, సోయం లచ్చుబాయి, నాయకులు మాడ దయాకర్, యూసుఫ్, మోటపల్కుల సురేష్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడాది క్రితం ఫిర్యాదు.. ఎలాంటి చర్యలు తీసుకోలేదు

**జనగామ జిల్లా, మే 16 (నేషనలిస్ట్ వాయిస్):**




పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో ప్రభుత్వ భూముల వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఏడాది క్రితమే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామానికి చెందిన యువకులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని 722 సర్వే నంబర్‌కు చెందిన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు, పోలీసు శాఖకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి వివాదాన్ని అడ్డుపెట్టుకుని రెండు సామాజిక వర్గాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని యువకులు తెలిపారు. కొంతమందిని బెదిరింపులకు గురిచేస్తూ, మరికొందరిని ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సమస్యపై వెంటనే విచారణ జరిపి ప్రభుత్వ భూములను పరిరక్షించాలని, ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పెట్రోల్ రూ.56 ఉన్నప్పుడే ధరలు ఎక్కువన్న వారు ఇప్పుడు ఎందుకు మౌనం

### ఇంధన ధరల పెరుగుదలపై కేంద్ర ప్రభుత్వంపై మాజీ ఎంపీటీసీ జనగామ రవి ఆగ్రహం

**పెద్దపల్లి జిల్లా: మే 16 నేషనలిస్ట్ వాయిస్**



దేశంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు రోజురోజుకు పెరుగుతూ సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నాయని మాజీ ఎంపీటీసీ జనగామ రవి మండిపడ్డారు. గతంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పెట్రోల్ ధర సుమారు రూ.56 ఉన్నప్పుడే అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ధరలు అధికమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారని గుర్తు చేశారు. అదే సమయంలో డీజిల్ ధర రూ.45 నుంచి రూ.55 మధ్య, వంటగ్యాస్ సిలిండర్ ధర సుమారు రూ.400 వరకు ఉన్నప్పటికీ ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపిస్తూ పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా పెద్దపల్లి జిల్లాలో లీటర్ పెట్రోల్ ధర ఇప్పటికే రూ.108 దాటిందని, ఇటీవల మరో మూడు రూపాయలు పెరగడంతో ప్రజలపై మరింత భారం పడిందని జనగామ రవి ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ ధర కూడా భారీగా పెరిగి రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు స్వల్ప ధరల పెరుగుదలకే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేసిన నాయకులు, ఇప్పుడు ధరలు రెట్టింపుకిపైగా పెరిగినా స్పందించకపోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం ప్రతి కుటుంబంపై తీవ్రంగా పడుతోందని తెలిపారు. రైతులు వ్యవసాయ పనులకు ఉపయోగించే డీజిల్ ఖర్చులు పెరగడంతో సాగు వ్యయం భారీగా పెరిగిందన్నారు. ట్రాక్టర్లు, మోటార్లు, వ్యవసాయ యంత్రాల నిర్వహణ ఖర్చులు అధికమై రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే ఆటో కార్మికులు, లారీ యజమానులు, చిన్న వ్యాపారులు కూడా ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇంధన ధరలు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల

# టీజీ ఎస్జీ డిసిఎఫ్ చైర్మన్ సరిత తిరుపతయ్య ని మర్యాదపూర్వకలంగా కలిసినలు ఎమ్మెల్యేలు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన లిసరిత తిరుపతయ్య ని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు చెందిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిలు శనివారం హైదరాబాదులోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు సరితమ్మ కి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.



# అంతరాష్ట్ర ముఠాల కదలికలపై నిఘా.. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో భద్రత కట్టుదిట్టం

## - పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

- బ్యాంకులు, జ్యువెలరీ షాపుల యాజమాన్యాలకు కీలక రక్షణ సూచనలు జారీ
- 24 గంటల పెట్రోలింగ్, విస్తృత నాకాబందీలతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం
- అనుమానాస్పద సమాచారాన్ని వెంటనే 'డయల్ 100/112' కు తెలియజేయాలని విజ్ఞప్తి






**కరీంనగర్, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మే**

ఇటీవల కాలంలో అంతరాష్ట్ర సాయుధ ముఠాలు బ్యాంకులు, జ్యువెలరీ షాపులు, ఆర్థిక సంస్థలను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అత్యంత కట్టుదిట్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పీఎంజే జ్యువెలర్స్ లో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకుని, కమిషనరేట్ పరిధిలోని అన్ని వ్యాపార, ఆర్థిక సంస్థల యాజమాన్యాలు, సెక్యూరిటీ ఏజెన్సీలు కింది రక్షణ సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సంస్థల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, క్యాష్ కౌంటర్లు, లాకర్ రూములు కవర్ అయ్యేలా హై-రిజల్యూషన్ నైట్ విజన్ సీసీటీవీ కెమెరాలను నిరంతర విద్యుత్ బ్యాకప్‌తో ఏర్పాటు చేసుకోవాలని, వాటి ఫుటేజీని కనీసం 90 రోజుల పాటు భద్రపరచాలని సూచించారు. సమీప పోలీస్ స్టేషన్, కంట్రోల్ రూమ్‌లకు అనుసంధానించబడిన బర్గర్ అలారాలు, పానిక్ బటన్లను అమర్చడంతో పాటు, గుర్తింపు పొందిన శిక్షణ కలిగిన సెక్యూరిటీ గార్డులను (వీలైనంత వరకు సాయుధ సిబ్బందిని) నియమించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, లోపలి ప్రాంగణంలోకి అనవసరమైన వ్యక్తుల రాకపోకలను నియంత్రించాలని, నగదు లేదా బంగారం రవాణా సమయాల్లో తీవ్ర గోప్యత పాటించాలని, సంస్థల్లో పనిచేసే రెగ్యులర్, తాత్కాలిక సిబ్బందికి పోలీస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించాలని ఆదేశించారు. హెల్మెట్ ధరించి అనవసరంగా లోపలికి వచ్చే వారి పట్ల, పరిసరాల్లో రెక్కీ నిర్వహిస్తున్నట్లు అనుమానం వచ్చే వారి పట్ల యాజమాన్యాలు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో సాయుధ నేరగాళ్లను నేరుగా ఎదుర్కొని ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా, కస్టమర్ల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మరోవైపు, అంతరాష్ట్ర ముఠాల కదలికలను అణచివేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతమైన నిఘా చర్యలు చేపట్టినట్లు సీపీ వివరించారు. వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, ఏటీఎం పరిసరాల్లో బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ వాహనాల ద్వారా 24 గంటల నిరంతర పెట్రోలింగ్ ముమ్మరం చేశామన్నారు. నగర ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, జాతీయ రహదారులపై ఆకస్మిక నాకాబందీలు, ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతరాష్ట్ర ముఠాలు, చోరీ సొత్తును కొనుగోలు చేసేవారిపై నిఘా ఉంచేందుకు స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్, లోకల్ పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారని, పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల పోలీస్ ఏజెన్సీలతో నిరంతరం సమాచారాన్ని పంచుకుంటున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని లాడ్జీలు, హోటళ్లు, అద్దె ఇళ్లు మరియు కొత్తగా వలస వచ్చిన అనుమానాస్పద వ్యక్తుల వివరాలను సేకరించి ముమ్మరంగా తనిఖీలు (వెరిఫికేషన్ డ్రైవ్స్) చేస్తున్నామని, పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక సాంకేతిక నిఘా ఉంచామని తెలిపారు. అంతరాష్ట్ర వ్యవస్థీకృత నేరాలను సమర్థవంతంగా అడ్డుకోవడంలో ప్రజల, వ్యాపారుల సహకారం ఎంతో కీలకమని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమానాస్పద కదలికలు కనిపించినా, గుర్తుతెలియని వ్యక్తులు నిఘా వేసినట్లు గమనించినా, లేదా అనుమానాస్పద వాహనాలు నిలిపి ఉంచినా వెంటనే పోలీసులకు లేదా 'డయల్ 100/112' కు సమాచారం అందించి సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల ఆస్తుల రక్షణకు కరీంనగర్ పోలీస్ యంత్రాంగం పూర్తి అంకితభావంతో పనిచేస్తుందని సీపీ స్పష్టం చేశారు.

# దివంగత కాంగ్రెస్ నేత సలీం కుటుంబానికి పరామర్శ

## అండగా ఉంటామని తాజుద్దీన్ భరోసా

**హుజురాబాద్/జమ్మికుంట మే 16 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ సలీం కుటుంబ సభ్యులను కరీంనగర్ డీసీసీ మైనారిటీ విభాగం చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్ పరామర్శించారు. ఈ నెల నాలుగో తేదీన రోడ్డు ప్రమాదానికి గురైన సలీం, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల పద్నాలుగో తేదీన తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా మొహమ్మద్ తాజుద్దీన్ మాట్లాడుతూ, సలీం కాంగ్రెస్ పార్టీలో అత్యంత నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా వెనుకాడకుండా, కాంగ్రెస్ పక్షాన నిలబడి సేవలు అందించిన సందర్భాలను ఆయన గుర్తు చేసుకున్నారు. సలీం మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.మొహమ్మద్ సలీం కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని తాజుద్దీన్ భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు సలీం కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మొహమ్మద్ కలీమొద్దీన్, మొహమ్మద్ అజీమ్, లాయఖ్ ఖాద్రీ, సలీం పాషా తదితర కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇంటర్మీడియట్ కళాశాలల్లో గ్రంథాలయ దినోత్సవం పఠనాసక్తిని పెంచుకోవాలి

## - డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

**వరంగల్/నెక్కొండ 16 మే నేషనలిస్ట్ వాయిస్**

కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకులు పఠనాసక్తిని పెంచుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమం ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం నాడు రాయపర్తి, కృష్ణాకాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరిగిన గ్రంథాలయ దినోత్సవంలో పాల్గొన్నారు. తొలుత గ్రంథాలయ పితామహుడు ఆర్ఎస్ రంగనాథన్ కు పూలమాలతో సత్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాలల్లో నిత్యం వార్తా పత్రికలు, మేగజైన్ల ద్వారా విద్యార్థుల్లో సమకాలీన సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు నిరంతర పఠనం పై దృష్టి సారించాలని తెలుపుతూ ఆధునిక కాలంలో డిజిటల్ లైబ్రరీలు, పీడీఎఫ్ డాక్యుమెంట్లు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సౌలభ్యం కొరకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందిస్తుందని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు తగు సదుపాయాలు కల్పిస్తే భవిష్యత్తులో మరిన్ని సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ జయకుమారి, శ్రీవినాస్ శర్మ, అధ్యాపకులు రమణారెడ్డి, రాజి రెడ్డి, ఉపేంద్రచారి అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.




# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## - రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని ఉద్యమాలు చేస్తుంటే అరెస్టులు చేయడం దుర్మార్గం - పల్లగొర్ల మోదీరాందేవ్

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట బ్యూరో మే 16**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మార్కెట్లలలో ధాన్యం పోసి 2నెలలు దాటిన ధాన్యం కొనుగోలు చేయట్లేదని యాదాద్రి భువనగిరిజిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేయాలని రైతు సంఘాలు పిలుపుమేరకు పెద్ద తుమ్మలగూడెం రైతుల ఆధ్వర్యంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్,ఎడ్ల మహాలింగం బయలుదేరి రామన్నపేటకు వచ్చిన క్రమంలో అరెస్టు చేసి రామన్న పోలీస్ స్టేషన్ కు తరలించారు.వారు తెలిపిన వివరాల ప్రకారం కలెక్టరేట్ వద్ద 11:30 కు ధర్నా చేయాలని రైతు సంఘాల పిలుపుమేరకు భువనగిరికి బయలుదేరుతున్న క్రమంలో పోలీసులు ఫోన్ లొకేషన్ ట్రాక్ చేసి రామన్నపేట పిఎస్ మెయిన్ రోడ్డు వద్ద ఎస్సై నాగరాజు వారి బృందం20 మంది పోలీసులతో కలిసి అరెస్టు చేశారు సాయంత్రం 6 గంటలకు విడుదల చేశారు ఈ క్రమంలో రైతు సంఘం నాయకులకు పోలీసులకు వాగ్వాదం జరిగింది రోడ్డుపై నుండి రౌడీలను గూండాలను అరెస్టు చేసినట్టుగా బలవంతంగా గుంజుకొచ్చి అరెస్టు చేసే ప్రభుత్వానికి రానున్న రోజుల్లో రైతులే బుద్ధి చెప్తారు అన్నారు.రైతులు మాట్లాడుతూ మార్కెట్లలో ధాన్యం బోసి నెలలు గడుస్తున్న కొనకపోవడంతో వర్షాలతో ధాన్యం తడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,అమాలి వాళ్లను లారీలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచాలని రైస్ ధాన్యం స్టోరేజ్ కి గిడ్డంగులను ఏర్పాటు చేయాలని మిల్లుల దోపిడిని అరికట్టాలి క్వింటాలుకు ఐదారు కేజీలు కట్ చేస్తున్న రైస్ మిల్లులను సీజ్ చేయాలని,కాంట వేసిన24 గంటల్లో రైతులకు డబ్బులు వేయాలని,అవినీతికి పాల్పడుతున్న అధికారులను తీసివేయాలని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులను అరిగోసలు పెడుతుంది అధికారంలోకి రాగానే రైతు డిక్లరేషన్ ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పి దాన్ని ఊసే లేదు రైతు బంధు కు మంగళం పలికి, రైతు కూలీల మాటే లేదు, రైతే రాజు చేస్తామని చెప్పి రైతులపైనే రాజకీయం చేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్తాం అన్నారు కనుక వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలి ఎలాంటి కటింగ్ లేకుండా చూడాలి 24 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు పడేలా చేయాలని రైతులన్నారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం

# నిరుపేద కుటుంబం దాహన సంస్కారాల ఖర్చులకు అండగా నిలిచిన!

## - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్

**సుల్తానాబాద్, మే-16నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూర్ గ్రామంలో మానవత్వాన్ని చాటుతూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ మరోసారి తమ సేవా భావాన్ని ప్రదర్శించారు. గ్రామానికి చెందిన కుండీ అమృతమ్మ అనే నిరుపేద మహిళ శుక్రవారం రాత్రి తీవ్ర అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ వెంటనే స్పందించారు.మృతురాలి కుటుంబ సభ్యులు దహన సంస్కారాల నిర్వహణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన మనోజ్ గౌడ్ మృతురాలి కుమారుడు కుండీ సంపత్‌కు మూడు వేల రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఇలాంటి క్లిష్ట సమయంలో సమాజం అంతా బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ సేవా కార్యక్రమాలను గ్రామస్తులు స్థానిక నాయకులు అభినందించారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, అబ్బోజు చారి, ప్రేమ్ కుమార్, లక్ష్మణ్, కుండీ రమేష్‌తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు..




# పద్మశాలి ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి!

## - పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి

**సుల్తానాబాద్ మే-16 నేషనలిస్ట్ వాయిస్**

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి ఆర్ ఆర్ గార్డెన్ ఆదివారం నిర్వహిస్తున్న పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమాన్ని పద్మశాలి కుల బాంధవులందరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామమూర్తి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దూడం వెంకటరమణ, పద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకట్ల రాజకుమార్, రాష్ట్ర నేతలు హాజరవుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో పద్మశాలి సంఘం సమస్యలపై అతిధులకు తెలుపుతూ, నూతనంగా ఎన్నిక కాబడిన మున్సిపల్ చైర్మన్ , కౌన్సిలర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ గా ఎన్నికైన వారందరికీ సన్మాన కార్యక్రమం ఆదివారం ఉదయం పది గంటలకు నిర్వహించబడును. జిల్లా లోని మండల, పట్టణ, గ్రామాల, పద్మశాలి సంఘం కులస్తులు పాల్గొని హాజరు కావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, సాయిరి మహేందర్, గుండా మురళి, సామల హరికృష్ణ,మేరుగు యాదగిరి, బత్తుల రమేష్, అడిచర్ల స్వతంత్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు..



# శంకరపట్నం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు గోపగోని బస్వయ్య గౌడ్ కృతజ్ఞతలు

**శంకరపట్నం మే 16,( నేషనలిస్ట్ వాయిస్) :**



శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గత ఆరు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహించే అవకాశాన్ని కల్పించిన పార్టీ అధిష్ఠానానికి, అలాగే ఈ కాలంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ గోపగోని బస్వయ్య గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన పదవీకాలంలో ఎన్నో రాజకీయ, సామాజిక కార్యక్రమాలు విజయవంతం కావడానికి టీపీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అందించిన మార్గదర్శకం, సహకారం ఎంతో ఉపయోగపడిందన్నారు. అలాగే గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా మరియు మండల స్థాయి నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. యువజన కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, కిసాన్ సెల్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐతో పాటు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విశేష పాత్ర పోషించారని తెలిపారు. ఎన్నికల సమయంలోనూ, పార్టీ కార్యక్రమాల్లోనూ కార్యకర్తలు చూపిన నిబద్ధత, కష్టపడి పనిచేసే తత్వం తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు అందించిన సహకారం కూడా మరువలేనిదని పేర్కొన్న ఆయన, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేసిన సేవ అమూల్యమని తెలిపారు. తాను అధ్యక్షుడిగా పనిచేసిన కాలంలో అందరూ ఒక కుటుంబంలా కలిసి ముందుకు సాగారని, అదే ఐక్యత భవిష్యత్తులో కూడా కొనసాగాలని ఆకాంక్షించారు. ఇకపై కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని గోపగోని బస్వయ్య గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తల ఆశీర్వాదం, సహకారం ఎల్లప్పుడూ తనపై ఉండాలని కోరుకుంటూ ఆయన మరోసారి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656